# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

మంగళవారం

30.12.2025


## పాలకుర్తి గ్రామంలో మనాలి ఠాకూర్ పర్యటన

- గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం
- ప్రజల సమస్యలే లక్ష్యంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాలన
- నూతన సర్పంచులు, వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు
- మనాలి ఠాకూర్

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 29 :**

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఆయన సతీమణి మనాలి ఠాకూర్ పాలకుర్తి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కలుసుకొని వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రజల నుంచి వివరాలు సేకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.పాలకుర్తి గ్రామం లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డ్ మెంబర్లకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. సర్పంచులు, వార్డ్ మెంబర్లు ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ గ్రామ సమస్యలను గుర్తించి, వాటిని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నిరంతరం పనిచేస్తున్నారని ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన అన్ని విధాలా సహకారం అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బీజేపీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చేన్నమనేని వికాస్ రావు సమక్షంలో చేరికలు

- చీర్లవంచ గ్రామ ఉపసర్పంచ్ మచ్చ శేఖర్ ఆరేపల్లి వార్డు సభ్యులు మంజేడి రాంబాబు
- అర్బన్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలో చీర్లవంచ గ్రామ ఉపసర్పంచ్ మచ్చ శేఖర్ ఆరేపల్లి వార్డు సభ్యులు మంజేడి రాంబాబు వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ చేన్నమనేని వికాస్ రావు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది గ్రామ అభివృద్ధి లక్ష్యంగా భారతీయ జనతా పార్టీలో చేరుతున్నట్టు వారు అభిప్రాయం వ్యక్తపరిచారు దేశం కోసం ధర్మం కోసం భారతీయ జనతా పార్టీలో చేరడం చాలా గర్వంగా ఉన్నది అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో అర్బన్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి గుండెకార్ల లక్ష్మణ్ ,ఆరేపల్లి గ్రామ ఉపసర్పంచ్ సిలువేని ప్రశాంత్ మండల ఉపాధ్యక్షులు బిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,వార్డు సభ్యులు సోల్ల దేవేందర్ నాయకులు కట్ట శ్రీకాంత్ బాలకృష్ణ కంసాని రాము గాండ్ల తిరుపతి పోచంపల్లి భాను సంజీవరెడ్డి దామోదర్ రెడ్డి పేరంగాని మల్లేశం,అల్లుగొండ సందీప్, ఏడపెల్లి కళ్యాణ్, జోగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## జీవో 252లోని లోపాలను సవరించాలి

- ఎన్యుజెఐ యూనియన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో
- కలెక్టర్ కు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతి పత్రం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మీడియా అక్రిడిటేషన్ జీవో ఎంఎస్ నెం.252 లోని లోపాలను సవరించాలని, గ్రామీణ జర్నలిస్టులకు చిన్న పత్రికలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్‌కు ఎన్యుజెఐ యూనియన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.వారు మాట్లాడుతూ గ్రామీణ విలేకరుల విద్యార్హతపై సడలింపు నివ్వాలని, అక్రిడిటేషన్ కార్డుల కోతను నివారించాలన్నారు.యూనియన్ల గుర్తింపులో 'సిండికేట్' విధానం పోవాలని, చిన్న పత్రికల మనుగడను కాపాడాలని తెలిపారు.సంక్షేమ నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారుపై అంశాలను పరిగణనలోకి తీసుకుని జీవో 252 లోని జర్నలిస్ట్ వ్యతిరేక నిబంధనలను సవరించేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఐ అండ్ పీఆర్ కమిషనర్ సిఫార్సు చేయాలని కోరారు.జిల్లా స్థాయిలో విచక్షణా అధికారాలతో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొల్లూరు శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు కోడం కనుకయ్య ఉపాధ్యక్షులు దూస రాజేందర్ సాగర్ల నరేందర్ సహాయ కార్యదర్శి చిలుక దేవదాస్ సంయుక్త కార్యదర్శి కోడం సురేష్ గుడిసె హరీష్ శివలింగం మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరిలోనే మోగనున్న తెలంగాణ

# మున్సిపల్ ఎన్నికల నగారా!

- గ్రేటర్ హైదరాబాద్ సహా ఎన్నికలనిర్వహణకు సర్కార్ కసరత్తు
- 2025జనవరి 26తో గడువు ముగిసినమున్సిపాల్టీలు, కార్పోరేషన్ లు
- ఎన్నికలసంఘం ఓటర్లజాబితా,వార్డుల విభజన ప్రక్రియ షురూ!
- సంక్రాంతి పండగ ముగిసిన వెంటనే మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్












**చెన్నూరి అన్వేషి**

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారాకు సమయం దగ్గరపడుతోంది. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీ కాలం ముగియనుండటంతో, 2025 ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ఇప్పటికే గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తి చేసిన ప్రభుత్వం, ఇప్పుడు మున్సిపాలిటీలు , మున్సిపల్ కార్పొరేషన్లలో ఎన్నికలు నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఫిబ్రవరి మొదటి వారంలోనే ఈ ఎన్నికల ప్రక్రియను ప్రారంభించి ఆ నెలాఖరులోగా పూర్తి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. రాష్ట్రంలోని మెజారిటీ మున్సిపాలిటీల గడువు 2025 జనవరి 26తో ముగిసింది. పాత పాలక వర్గాల గడువు ముగిసిన వెంటనే ప్రత్యేక అధికారుల పాలన విధించారు. ఇప్పటికే ఏడాది అవుతున్నందున సాధ్యమైనంత త్వరగా ప్రజాస్వామ్య పద్ధతిలో కొత్త పాలక మండళ్లను ఎన్నుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా రూపకల్పన, వార్డుల వారీగా విభజన ప్రక్రియపై ఇప్పటికే దృష్టి సారించింది.మున్సిపల్ ఎన్నికలకు ప్రధాన అడ్డంకిగా మారిన బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వం ఎటూ తేల్చుకోలేకపోతోంది. కోర్టులో ఉన్నందున అధికారికంగా రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలనుకుంటున్నారు. జనవరి మధ్యలో సంక్రాంతి పండగ ముగిసిన వెంటనే మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఫిబ్రవరిలో మూడు విడతల్లో పోలింగ్ నిర్వహించేలా ఎన్నికల సంఘం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. మార్చిలో విద్యార్థులకు వార్షిక పరీక్షలు ఉంటాయన్న ఉద్దేశంతో, ఫిబ్రవరి నెలాఖరుకల్లా ఎన్నికల ప్రక్రియను క్లోజ్ చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశి ంచింది.ఈ మున్సిపల్ ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీకి అగ్నిపరీక్షగా మారనున్నాయి. గ్రామాల్లో తాము పట్టు నిరూపించుకున్నామని కాంగ్రెస్ భావిస్తోంది. పట్టణాల్లోనూ తమదే పట్టు అని అనుకుంటున్నారు. బీఆర్ఎస్ , బీజేపీ తమ సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాయి. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని మున్సిపాలిటీలు మరియు ప్రధాన నగరాల పీఠాలను దక్కించుకోవడమే లక్ష్యంగా పార్టీలు వ్యూహప్రతివ్యూహాలు రచిస్తున్నాయి. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు జనవరి 2020లో జరిగాయి. తెలంగాణలో జరిగిన ఈ ఎన్నికల్లో అప్పటి అధికార పార్టీ బిఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేసింది. మొత్తం 120 మున్సిపాలిటీలకు గానూ, టీఆర్ఎస్ 104 స్థానాలను కైవసం చేసుకుంది. కాంగ్రెస్ 7, బిజెపి 2, ఎంఐఎం 2 స్థానాల్లో గెలిచాయి. ఎన్నికలు జరిగిన 9 కార్పొరేషన్లలోనూ టీఆర్ఎస్ జెండా ఎగురవేసింది. హైదరాబాద్లో మాత్రం హోరాహోరీ పోరు సాగింది. టీఆర్ఎస్ 56 డివిజన్లు , బిజెపి 48 డివిజన్లు , ఎంఐఎం 4 డివిజన్లు, కాంగ్రెస్ 02 డివిజన్లు గెలుచుకున్నాయి. ఈ సారి ఫలితాలను తారుమారు చేస్తామని పార్టీలు అంటున్నాయి.

## హుజురాబాద్ ఎంఈఓపై ఫిర్యాదుకు మానవ హక్కుల కమిషన్ స్పందన

- ఎస్‌హెచ్‌ఆర్‌సీ కేసు నమోదు
- త్వరలో నోటీసులు, విచారణ
- ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్

**హుజూరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి:**

హుజురాబాద్ మండల విద్యాధికారి (ఎంఈఓ)పై చేసిన ఫిర్యాదుకు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ స్పందించింది ఎస్‌హెచ్‌ఆర్‌సీ డైరీ నంబర్ 7146/సీఆర్/2025, కేసు నంబర్ 3874/36/2/2025 కింద కేసు నమోదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ మీడియా సమావేశంలో తెలిపారు ఈ కేసుపై త్వరలోనే నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టనున్నట్లు వెల్లడించారు ఈ సందర్భంగా సూర్యకిరణ్ మాట్లాడుతూ పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు అని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగం అంటే ప్రభుత్వ ఆశయాలను అమలు చేయడమేనని కానీ హుజురాబాద్ మండల విద్యాధికారి తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ విద్యార్థుల హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు విద్యార్థులకు అత్యంత కీలకమైన గణితం బోధించాల్సిన ఉపాధ్యాయుడిని కార్యాలయ పనుల కోసం వినియోగించుకోవడం వల్ల రెండు సంవత్సరాలుగా విద్యార్థులు గణిత విద్యకు దూరమయ్యారని పేర్కొన్నారు ఈ వ్యవహారంపై ఎంఈఓతో పాటు గోపాల్ రెడ్డి అనే ఉపాధ్యాయుడిపై గత కొన్ని రోజులుగా పోరాటం చేస్తున్నామని తెలిపారు ఈ అంశంపై జిల్లా కలెక్టర్‌కు వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులకు పాఠశాల విద్యా శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్‌కు ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని విమర్శించారు అందుకే విద్యార్థుల విద్యా హక్కులు హరించబడుతున్నాయన్న అంశంపై మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించగా స్పందన లభించిందని తెలిపారు ఈ విషయాన్ని తేలికగా వదిలిపెట్టేది లేదని అవసరమైతే లోకాయుక్తలో కూడా ఫిర్యాదు చేసి న్యాయస్థానాన్ని ఆశ్రయి స్తానని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని సూర్యకిరణ్ స్పష్టం చేశారు మానవ హక్కుల కమిషన్ స్పం దనకు ధన్యవాదాలు అని ఆయన తెలిపారు.



## హైదవ ధర్మ జాగరణ సంస్థ 2026 ఇంగ్లీష్ క్యాలెండర్ ఆవిష్కరణ



**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

హైదవ ధర్మ జాగరణ సంస్థ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన ఇంగ్లీష్ క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా, 2026 జనవరి 5వ తేదీన మల్లారెడ్డి నగర్ ఓం జెండా చౌక్ వద్ద నిర్వహించనున్న 163వ స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమానికి యువతను మరియు ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.స్వామి వివేకానందుల ఆశయాలు యువతకు ప్రేరణగా నిలిచి, క్రమశిక్షణ, ఐక్యత, వ్యక్తిత్వ వికాసం మరియు సేవాభావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి సంస్థ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై, ధర్మ పరిరక్షణ పట్ల తమ ఐక్యతను మరోసారి చాటిచెప్పారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీ దంపనబోయిన శ్రీనివాసు , శివానందం, ఓంకార్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, డి.ఎల్.ఎస్ చారి, చింత శివరాజ్,శ్రీ సుమన్ రెడ్డి, వాసుదేవ రావు , మల్లేశం, పి . లక్ష్మి రెడ్డి, నిమ్జ్ శ్రీనివాస్, శ్రీకాంత్, సందీప్ జాదవ్, కిష్టా రెడ్డి, సుబ్బిరాం రెడ్డి, సాయినాథ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# సూరారంలో నాలా విస్తరణ కు అడ్డంకిగా మారిన చెట్టును ఎప్పుడు తొలగిస్తారు



- వాహనదారుల ఇబ్బందులు అధికారులకు కనబడవా...
- ప్రజావాణి లో పిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త రవీందర్ ముదిరాజ్..

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని సూరారం ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న నాలా నిర్మాణం పనులకు ఆటంకంగా మారిన చెట్టును తొలగించడం లో అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రజావాణి లో పిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త రవీందర్ ముదిరాజ్ ఫిర్యాదు చేశారు. ఈమెరకు ప్రజావాణిలో గాజురామారం, సర్కిల్, కమిషనర్ కు, ఫిర్యాదు సూరారం ఎక్స్ రోడ్లో నత్త నడకన నడుస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిసి త్వరగా పూర్తి చేయాలని అక్కడున్న రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టును తొలగించే విధంగా ఫారెస్ట్ అధికారులతో మాట్లాడాలని విన్నవించడం జరిగింది. దీనితో కిలోమీటర్ల కొద్ది ట్రాఫిక్ జామ్ అవడం ప్రజలకు ఉద్యోగస్తులకు విద్యార్థులకు తీవ్ర ఆలస్యమవుతుందని తెలియపరచడం జరిగింది, మరియు సర్కిల్ పరిధిలో నాణ్యతలేని ప్లాస్టిక్, ఇస్తరాకులు విచ్చలవిడిగా,వాడడం వల్ల గోమాత, జలమాత, భూమాత, సర్వనాశనమయ్యే ప్రమాదం ఉంది కావున ఫంక్షన్ హాల్ వాళ్లకు హోటల్స్ లకు, రై తు బజార్ వారికి,వచ్చే నెలలో జాతర్లలో మీరు ముందుగా నోటీసులు ఇవ్వాలని గుడిలో ప్లాస్టిక్, కవర్లు, ఇస్తార్లు, వాడరాదనీ ఆ యొక్క కమిటీ అధ్యక్షులకు, కార్యదర్శులకు, ఎండోమెంట్, వారికి తెలియపరచాలని కోరడమైనది.



# దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ చొరవతో

## బుడ్డ తండా బ్రిడ్జి పనులకు సర్వే

- తండా వాసుల చిరకాల స్వప్నం నెరవేరనుంది
- బుడ్డ తండా ( బాలాజీ తండా) బ్రిడ్జి పనులకు సర్వే
- తీరనున్న తండా ప్రజల కష్టాలు
- బ్రిడ్జి పనులకు తీర్మానం చేసిన మర్రిచెట్టు తాండ గ్రామపంచాయతీ
- సర్వే చేపట్టడం పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన మర్రిచెట్టు తాండ సర్పంచ్ నేనావత్ గీత జై లాల్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చొరవతోగ్రామీణ తండ ప్రాంతాల రోడ్లకు మోక్షం కలగనుంది. దేవరకొండ మండలంలోని మర్రిచెట్టు తండా వెంట గల దుబ్బ తండా (బాలాజీ తండా) చిర కాల స్వప్నం నెరవేరనుంది. మర్రి చెట్టు తండా నుండి ప్రస్తుతం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన దుబ్బ తండా ( బాలాజీ తండా) కు వెళ్లాలంటే మైనంపల్లి వాగు పారుతుండేది .దీంతో వర్షాకాల సమయంలో వాగు పొంగడంతో రాకపోకల అంతరాయం ఏర్పడేది. తండా నుండి మండల కేంద్రానికి వెళ్లడానికి ప్రత్యామ్నాయ మార్గం లేకపోవడం అత్యవసర పరిస్థితుల్లో వాగు గుండ వెళ్లి ప్రాణాలను కోల్పోయే పరిస్థితి ఏర్పడేది. గత సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి వాగు పొంగడంతో తండాకు చేరుకోవడానికి వృద్ధుడు వాగు దాటుతూ వాగులో కొట్టుకుపోయాడు. ఈ ఏడాది కురిసిన భారీ వర్షాలకు వాగు పెద్ద ఎత్తున రావడంతో మర్రి చెట్టు తండా గ్రామపంచాయతీ తోపాటు ఇండ్లలోకి నీరు వెనకకు వచ్చి తీవ్రంగా నష్టపరిచాయి . ఇరు తాండ ప్రజలు అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తాండా ప్రజల కు ఎమ్మెల్యే చొరవతో బ్రిడ్జి పనులకు వేగవంతంగా పనులు చేపట్టడానికి సర్వే జరిగింది. సోమవారం మర్రిచెట్టు తండా గ్రామపంచాయతీ లో ఇరిగేషన్ రవి సర్వేర్ ప్రణీత్ వివేక్ లతోపాటు మరి చెట్టు తండా సర్పంచ్ నేనావత్ గీత జైలాల్, దుబ్బ తండా సర్పంచ్ కొండల్ నాయక్ , ఫీల్డ్ ఆఫీసర్ సక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు త్వరగా పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సోమవారం అర్జీదారాల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన దండ నాయకుల విజయలక్ష్మి తన భర్త చనిపోయారని, మరణ ధ్రువీకరణ పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం పారుపల్లి గ్రామానికి చెందిన భోగే రాజేశ్వరి తన భర్త మరణించినందున సంబంధిత కుటుంబ సభ్యుల ధృవపత్రాన్ని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన సంధ్యవేణి నడిపి రాజం తాను కొనుగోలు చేసిన భూమి నిషేధిత జాబితాలో ఉందని తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లాలోని పోచంపాడు గ్రామస్తులు తమ గ్రామ శివారులోని హద్దుల సమస్యలు, విచారణ చేసి పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన మంద ఇసయ్య తనను, తన భార్యను ఇంటి నుండి వెళ్లగొట్టిన తన చిన్న కొడుకు, కోడలు వేధింపుల నుండి కాపాడి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని దొరగారిపల్లె ప్రాంతానికి చెందిన కొడిపే పోశవ్వ తనకు ఒంటరి మహిళ పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండల కేంద్రానికి చెందిన ఆడెపు రాయమల్లు తన స్వార్జిత ఆస్తిని తన కుమారులకు పంచి ఇచ్చానని, ప్రస్తుతం తన పోషణ పట్టించుకోవడం లేదని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# అక్రమ ఇసుక తవ్వకాలపై ఉక్కు పాదం - జిల్లా కలెక్టర్ పి. రాజబాబు

**మార్కాపూర్ ప్రకాశం డిసెంబర్ 29 నీలగిరి వార్త ప్రతినిధి.**

ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై ఉక్కు పాదం మోపాలని జిల్లా కలెక్టర్ శ్రీ పి. రాజబాబు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా ఒక్క ఇసుక రేణువు కూడా తరలినా సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పాలేరు వాగు పరిధిలోని జరుగుమల్లి, పొన్నలూరు మండలాల్లో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయనే ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజుతో కలిసి సోమవారం ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. స్థానిక పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.వాగులు ఇతర వనరులలో కేవలం 500 మీటర్ల పరిధిలోని స్థానిక గ్రామస్తులు మాత్రమే ఇసుకను వినియోగించుకునేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని, అంతకు మించి ఇతర ప్రాంతాలకు పాలేరు ఇసుకను తరలించేందుకు అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ అధికారికంగా ఏర్పాటు చేసిన ఇసుక యార్డుల నుంచే వినియోగదారులు ఇసుక కొనుగోలు చేయాలని సూచించారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తవ్విన లేదా రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా ఇసుక తరలించే వాహనాలను తక్షణమే సీజ్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాలేరు పరిధి లోని గ్రామాల ప్రజలకే ఇసుక వినియోగం కల్పించేలా ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి, పంచాయతీ కార్యదర్శి ద్వారా రసీదు తీసుకొచ్చిన వారికే ఇసుక సరఫరా చేయాలని సూచించారు.ఉచిత ఇసుక పేరుతో జరుగుతున్న అక్రమ తవ్వకాలు, రవాణాపై ఎలాంటి సడలింపు ఉండదని పునరుద్ఘాటించిన కలెక్టర్, ప్రభుత్వం ప్రకటించిన ఉచిత ఇసుక విధానంపై స్థానిక ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, డీటీసీ సుశీల, ఒంగోలు డీఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, సంబంధిత మండలాల తహసీల్దారులు, పోలీస్ ఇన్స్పెక్టర్లు





పాల్గొన్నారు.

## కలకోవ గ్రామసర్పంచిగా నూతనంగాఎన్నికైన మండవ వెంకటాద్రి,ని సన్మానించిన సిపిఎం పార్టీ రాష్ట్రకార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 29**

మునగాల: మునగాలమండలపరిధిలోని కలకోవ, గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి, జగన్నాధపురం గ్రామ సర్పంచ్, బొల్లం యమునా లింగరాజు, నరసింహులగూడెం గ్రామ సర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య, నారాయణగూడెం గ్రామ సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు, కొక్కిరేణి గ్రామ సర్పంచ్ దాసరి శ్రీనివాస్, రేపాల ఉపసర్పంచ్ తుమ్మ సతీష్, నరసింహులగూడెం ఉపసర్పంచ్ సీతారాములు, గ్రామాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికైన నూతన గ్రామపంచాయతీ సర్పంచులను, సిపిఎం పార్టీ సూర్యాపేటజిల్లా కమిటీ విస్తృత స్థాయిసమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ, తెలంగాణరైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ బుర్రి శ్రీరాములు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం పార్టీ రాష్ట్ర,జిల్లా, మండల, కార్యదర్శులు ఘనంగా సన్మానించారు,ఈకార్యక్రమంలో సిపిఎంపార్టీజిల్లాకార్యవర్గసభ్యులు ములకలపల్లి రాములు, కెవిపిఎస్ జిల్లాకార్యదర్శి కోట గోపి, కొక్కిరేణి సొసైటీ చైర్మన్ చందా చంద్రయ్య,సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు షేక్ సైదా, బచ్చలకూరి స్వరాజ్యం, జూలకంటి విజయలక్ష్మి, ఆరె రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కూచిపూడి నృత్యంలో వర్షిత ప్రతిభ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం వేదికగా ఆదివారం జరిగిన కూచిపూడి నాట్య ప్రదర్శనలో మంచిర్యాల జిల్లా పద్మావతి కాలనీకి చెందిన వేముల సతీష్ స్వప్న దంపతుల కుమార్తె వేముల వర్షిత పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించింది. వర్షిత గత కొంత కాలంగా కూచిపూడి నృత్యంలో అద్భుత ప్రదర్శనలతో జిల్లా వ్యాప్తంగా గుర్తింపు పొందింది. మందమర్రి మండలంలోని క్రైస్ట్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వర్షిత శ్రీ విద్యా నాట్యాలయంలో గురువు రమాదేవి ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకుంటుంది. హైదరాబాద్ లో ఏడు వేల మంది చిన్నారులతో ఆదివారం నిర్వహించిన సామూహిక కూచిపూడి నృత్య పోటీల్లో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్లో స్థానం పొందటంతో నాట్య గురువు రమాదేవి, పాఠశాల అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేస్తు వర్షితను అభినందించారు. ఈ సందర్భంగా వేముల సతీష్ స్వప్న దంపతులు మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయ బృందం, నాట్య గురువు రమాదేవి శిక్షణతో వర్షిత గుర్తింపు పొందందని గురువులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల్లో విశ్వాసం పెంచే దిశగా పోలీసుల పని ఉండాలి: కలెక్టర్ పి.రాజబాబు

**మార్కాపురం ప్రకాశం డిసెంబర్ 29 నీలగిరి వార్త ప్రతినిధి.**

ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై నమ్మకం మరింత బలపడేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ పి. రాజబాబు సూచించారు. నేరాల నియంత్రణతో పాటు సత్వర విచారణ ద్వారా బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల జనాభా అధికంగా ఉన్న నేపథ్యంలో, వారికి సంబంధించిన చట్టాలను పక్కాగా అమలు చేస్తూ జవాబుదారీతనంతో వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు.విచారణ ప్రక్రియలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించి నేరాలను త్వరితగతిన ఛేదించాలన్నారు. పోలీస్ శాఖ వార్షిక నేర సమీక్ష సమావేశంలో మాట్లాడిన కలెక్టర్, పోలీస్, రెవెన్యూ అధికారులు సమిష్టిగా పనిచేస్తేనే శాంతిభద్రతలు మరింత బలోపేతమవుతాయని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు శాఖాపరంగా తీసుకున్న చర్యలను వివరించారు. నేరాల తగ్గింపుకు చేపట్టిన చర్యలు, కేసుల విచారణలో సాధించిన పురోగతి, ప్రజా భద్రతకు అమలు చేస్తున్న కార్యక్రమాలను సమగ్రంగా వివరించారు. ప్రజల సహకారంతో చట్టపాలనను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని ఎస్పీ తెలిపారు.



## ఉన్నావ్ అత్యాచార కేసులో సుప్రీం జోక్యం

**నీలగిరి వార్త ప్రతినిధి**

ఈ వ్యాజ్యంపై సీజేఐ సూర్యకాంత్, న్యాయమూర్తులు జేకే.మహేశ్వరి, జస్టిస్ అగస్టీన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం.. సోమవారం విచారణ చేపట్టింది. బాధితురాలి భద్రతకు సంబంధించిన అంశాలతో సీబీఐ ప్రస్తావించిన అంశాలను ధర్మాసనం పరిశీలించింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఉత్తర్వులను నిలిపివేయడంతో పాటు నిందితుడు కుల్దీప్ సెంగార్‌కు నోటీసులు జారీ చేసింది. బెయిల్ రద్దు పిటిషన్‌పై నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని సెంగార్‌ను ఆదేశించింది.ఉత్తర్ ప్రదేశ్‌లోని ఉన్నావ్ జిల్లాలో 2017లో 17ఏళ్ల ఓ బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. మాజీ ఎమ్మెల్యే, నాటి బీజేపీ నేత కుల్దీప్ సెంగార్ ఈ కేసులో ప్రధాన నిందితుడిగా తేలాడు. అయితే.. ఈ కేసు విచారణలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. 2018లో ఈ కేసును సీబీఐ విచారణ చేపట్టింది. ఆ తర్వాత యూపీ ట్రయల్ కోర్టు, ఢిల్లీ కోర్టులకు మారింది. 2019 డిసెంబర్‌లో కుల్దీప్ దోషిగా తేలడంతో అతనిపై జీవితఖైదు విధించింది న్యాయస్థానం.

# టియూడబ్ల్యూజే హెచ్ -143 మేడ్చల్ జిల్లా అధ్యక్షులుగా కోలా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా కొలిపాక వెంకట్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ , టీజేఎఫ్ (హెచ్ -143) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శు లుగా కోలా వెంకటేశ్వర్లు (మేడ్చల్ జిల్లా సాక్షి రిపోర్టర్), కొలెపాక వెంకట్ (కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నమస్తే తెలంగాణ ఇన్చార్జి) లు ఎంపిక అయ్యారు. ఈ మేరకు టీయూడబ్ల్యూజే, టీజేఎఫ్ అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ అధ్యక్ష, కార్యదర్శులకు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన వెంకటేశ్వర్లు, వెంకట్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అల్లం నారాయణ, ఆస్కానీ మారుతి సాగర్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రధానంగా జర్నలిస్టులను విడగొట్టేందుకు ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జీవో 252 కు వ్యతిరేకంగా జర్నలిస్టులందరినీ ఐక్యం చేసి పోరాటం కొనసాగిస్తామన్నారు. అదే సమయంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు అందేలా చూస్తామన్నారు. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.




# విద్యుత్ బకాయి సమస్యపై కుత్బుల్లాపూర్ - మాజీ ఎమ్మెల్యే,

## - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని కలిసిన జగద్గిరిగుట్ట రాజీ గృహకల్ప వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప లో నీటి సరఫరాకు వాడుతున్న మోటార్ల బిల్లు బకాయి ఉన్నందున విద్యుత్ అధికారులు మోటర్ కనెక్షన్ కట్ చేస్తామని కాలనీ వాసులకి చెప్పడం జరిగింది. ఈ విషయం కాలనీవాసులు అందరూ కలిసి ఈరోజు షాపూర్ నగర్ లోని లికుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి తెలపడం జరిగింది. గతంలో ఉన్న కమిటీ ప్రతి ఇంటి నుండి వసూలు చేసిన పైసలు విద్యుత్ డిపార్ట్మెంట్ వారికి కట్టలేదని అందుచేత కరెంట్ బిల్లు బకాయి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ దీనిపై విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప అధ్యక్షుడు అంజయ్య, ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటస్వామి గౌడ్, వంగ పరశురాములు, వైకుంఠం, సంధ్య, మాధవి రెడ్డి, ఎండి రంజాన్, అనూష, అనిత, మమత, జిలాని, ఇస్మాయిల్, జహీర్, రాజేశం మరియు కమిటీ వారు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# పాలకులు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

ఎచ్ ఎమ్ టి ఖాళీ స్థలంలో బస్సు డిపో మరియు ప్రభుత్వం స్పెషలిటీ ఆసుపత్రి ఏర్పాటు చెయ్యాలని కోరుతూ నేడు జగతగిరిగుట్ట సిపిఐ కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది.ఈ రిలే నిరాహార దీక్షలో సిపిఐ రాష్ట్ర సభ్యులు ఏసురత్నం, ఇమామ్ లకు దండలు వేసి దీక్షను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ హెచ్ ఎమ్ టి ఖాళీ స్థలంలో బస్సు డిపో ఆసుపత్రి నిర్మాణం చేస్తామని అప్పటి టి ఆర్ ఎస్ ఇప్పటి కాంగ్రెస్ ఇక్కడి ఎమ్మెల్యే,కార్పొరేటర్ ఎన్నికల్లో హామీలు ఇచ్చి ఓట్లు వెయ్యించుకొని గెలిచి ఇప్పుడు వాటిని ఏ మాత్రం పట్టించుకోలేదని వాటిని సాదించుకోవడం కోసం సిపిఐ గా అనేక సార్లు ధర్నాలు, దీక్షలు,మంత్రి ని కలవడం జరిగిందని ఆసుపత్రి కోసం 25 ఎకరాలు సాధించుకున్నామని, సాధించిన వాటిని కూడా పట్టించుకోక పోవడం దారుణమాని ఇప్పటికైన ప్రజా ప్రతినిధులు సిపిఐ తో కలిసి పోరాటాలు చెయ్యాలని కోరారు. ఈ నిరాహార దీక్షలకు స్థానికులు తమ మద్దత్తు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండలం కార్యదర్శి స్వామి,సహాయం కార్యదర్శులు హరినాథ్,రాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,శాఖ కార్యదర్శి సహాదేవ్ రెడ్డి,యువజన సంఘం అధ్యక్షులు సంతోష్,ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ చారీ,సిపిఐ నాయకులు నగేష్ చారీ,బాబు,నారాయణ మేస్త్రి,నర్సీయ్య,మహాముద తదితరులు పాల్గొన్నారు.




# రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో రాయికల్ లో నోట్ బుక్స్ పంపిణీ





**(నీలగిరి వార్త ప్రతినిధి)**

**షాద్ నగర్ 29/12/2025**

ఫరూక్ నగర్ మండల్ రాయికల్ గ్రామం ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రంగారెడ్డి జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ ఆధ్వర్యంలో నోట్ బుక్ పంపిణీ కార్య క్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్య క్షులు గందె సురేష్ మాట్లాడుతూ రాయి కల్ గవర్నమెంట్ స్కూళ్లలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని మరియు షాద్నగర్ ఆర్యవైశ్య వ్యాపారస్తుల సహకారంతో రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గవర్నమెంట్ స్కూల్లో 25వేల నోట్ బుక్స్ పంపిణీ లో భాగంగా ఈరోజు రాయికల్ గ్రామంలో పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బుక్స్ కమిటీ చైర్మన్ ఎల్మర్తి నారాయణ,బుక్స్ కమిటీకి ఆర్థికంగా సహకరించిన షాద్ నగర్ లక్ష్మీ స్టీల్ అండ్ సిమెంట్ అధినేత ఉప్పల శివ అండ్ బ్రదర్స్ ఫరూక్ నగర్ మండల మాజీ అధ్యక్షులు బుక్స్ కమిటీ కో చైర్మన్ హనుమారి మురళీధర్, మండల మాజీ అధ్యక్షులు ఎల్మర్తి జగదీశ్వర్, మండల కోశాధికారి గజవాడ యశ్వంత్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ మల్లిపెద్ది శ్రీనివాస్, సామజిక కార్యకర్త నీల రవీందర్, రాయికల్ గ్రామ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్, ఉపసర్పంచ్ యాదయ్య, వార్డు సభ్యులు శ్రీను, వేణు, రాయికల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ, మరియు ఉపాధ్యాయులు, గ్రామ యువ కులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని దిగ్విజయం చేయడం జరిగింది.

# చైనీస్ మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు - వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

గాలిపటాలు ఎగురావేయడానికి చైనిస్ మాంజా ను ఉపయోగించవద్దు అని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ తెలిపినారు. చైనీస్ మాంజా (నైలాన్/ సింథటిక్ దారం) విక్రయించడం, నిల్వ చేయడం వాడటంపై ప్రభుత్వం నిషేధం విధించిందని, పర్యావరణానికి, పక్షులకు మరియు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న ఈ ప్రమాదకరమైన మాంజాను విక్రయించడం చట్టరీత్యా నేరమని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ దారం గాలిపటాలు ఎగురవేసే సమయంలో మెడకు లేదా శరీర భాగాలకు తగిలితే తీవ్రమైన గాయాలు కావడమే కాకుండా ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని, గతంలో ఇలాంటి ఘటనలు ఎన్నో చోటుచేసుకున్నాయని ఎస్పీ గుర్తు చేశారు.జిల్లాలోని ఫ్యాన్సీ షాపులు, గాలిపటాల విక్రయ కేంద్రాలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని, ఎక్కడైనా నిషేధిత చైనీస్ మాంజా కనిపిస్తే వెంటనే వాటిని సీజ్ చేయడమే కాకుండా సంబంధిత విక్రేతలపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. కేవలం వ్యాపార లాభాల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని ఆమె వ్యాపారులకు సూచించారు. పర్యావరణ హితమైన, సురక్షితమైన నూలు (కాటన్) దారాలను మాత్రమే విక్రయించాలని కొనుగోలు చేయాలని ఎస్పీ కోరారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల ఇట్టి విషయం పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా ఎవరైనా రహస్యంగా చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు సమాచారం




తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డైల్ 100 కు సమాచారం అందించాలని ఎస్పీ జిల్లా ప్రజలను కోరారు.

# నిజాంపేట్ లోని తురుక చెరువు మురికి నీటి తో భూగర్భ జలాలు కలుషితం

## - శ్రీనివాస్ నగర్ కాలనీ పాపయ్య కుంట నేటి చెరువు లలోకి మురికి నీరు







**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

నిజాంపేట్ సర్కిల్ నందు తురుక చెరువు నుండి వచ్చే మురికి నీరు వల్ల శ్రీనివాస్ నగర్ కాలనీ పాపయ్య కుంట నేటి చెరువు మురికి చెరువు అయింది కాకుండా భూగర్భ జలాలు కలుషితమవడం మరియు వర్షాకాలంలో రోడ్డుపై నీరు రావడం &అంతేకాకుండా సర్వే నెంబరు 178, 179 ది స్కూల్ ఆనుకొని ఉన్న పార్క్ స్థలం నందు ప్రగతి స్కూల్ వారు రూముల నిర్మాణం వినియోగం మరియు పార్కును శుభ్రం చేసి ప్రజలకు అందుబాటులో తేవడం కాకుండా పార్కు నందు స్విమ్మింగ్ పూల్ ని పునరుద్ధరించి ప్రజా వినియోగంలోకి తేవాలని మరియు పార్క్ కి స్వామి వివేకానంద పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ నిజాంపేట్ సర్కిల్ కార్యాలయంలో అడిషనల్ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ 2022 కు ముందు అప్పటి బీఆర్ఎస్ నాయకులు చేసిన తప్పిదం వల్ల తుర్క చెరువు నీళ్లు పాపయ్య కుంటలో కలపడం వల్ల మురికినీటి చెరువు తయారవుడమే కాకుండా పాపయ్య కుంట నుండి నీళ్లు చెరువులోకి వెళ్లడానికి నాలా నిర్మించక పోవడం కాకుండా మురికి నీరు వల్ల భూగర్భ జలాలు కలుషితం అవడం జరిగింది, సమస్య పరిష్కారానికి రాజధాని స్కూల్ వద్ద నుంచి బండారు లేఔట్ నుండి వచ్చే ఎస్ ఎన్ డి పి నాలకు తుర్కచెరువు నీళ్లు కలపడం వల్ల పాపయకుంటను పరిరక్షించడమే కాకుండా భూగర్భ జలాలు కలుషితం కాకుండా చూడవచ్చని ఈ దిశగా నాలా నిర్మించాలని కోరడమే & ప్రగతి స్కూల్ ఆనుకొని సర్వే నెంబర్ 178,179 నందు మూడెకరాల పార్క్ స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ లేకపోవడం మరియు పార్క్ స్థలంలో రెండు రూములు నిర్మించుకొని ప్రగతి స్కూల్ వారు నివసించడం మరియు పార్కులో శుభ్రం చేయకపోవడం వల్ల ప్రజా వినియోగం లేకపోవడం మరియు గత గ్రామపంచా యతీ సమయంలో కోటి రూపాయలు పై చిలుకు వెచ్చించి స్విమ్మింగ్ పూల్ నిర్మిం చిన కార్పొరేషన్ అభివృద్ధి చేయకపోవడం వల్ల ఈరోజు సిమ్మింగ్ పూల్ పై ఉన్న రేకుల షెడ్డు కోల్పోవడం జరిగింది, ఈ సమస్యపై గతంలో పలుమార్లు ఫిర్యాదు చేసిన ప్రస్తుత డిప్యూటీ కమిషనర్ చర్యలు తీసుకోకపోవడం చూస్తే పార్క్ ను కాపాడాలని ఆలోచన లేనట్టుగానే కనిపిస్తుంది అని తక్షణమే మురికి నీటి సమస్యను పరిష్కరించే విధంగా నాలా ఏర్పాటు మరియు ప్రగతి స్కూల్ పక్కనే పార్క్ స్థలాన్ని ఆక్రమించుకొని రూముల నిర్మాణాన్ని కూల్చివేసి పార్కు మొత్తం శుభ్రం చేసి ప్రజా వినియోగంలో తేవడమే కాకుండా స్విమ్మింగ్ పూల్ ని అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మరియు ఈ పార్క్ కి స్వామి వివేకానందాన్ని నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, ఆంజనేయులు, పాండు, ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దుందిగల్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ ను కలిసిన సర్పంచుల ఫోరం

## - మాజీ అధ్యక్షులు, దుందిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

మేడ్చల్మల్కాజ్గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుందిగల్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన వెంకటేష్ నాయక్ ని ఉమ్మడి ఖుత్బుల్లాపూర్ మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు, దుందిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కావలి గణేష్ నూతన డిప్యూటీ కమిషనర్కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, దుందిగల్ సర్కిల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఓఆర్ఆర్ నుంచి దుందిగల్ గ్రామం వరకు రాత్రి వేళల్లో సరైన వెలుతురు లేకపోవడంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని, వెంటనే స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారులి. అలాగే రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర మౌలిక వసతుల అభివృద్ధిపై కూడా చర్చించారు.దీనికి స్పందించిన డిప్యూటీ కమిషనర్ వెంకటేష్ నాయక్ గారు ప్రజా సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో జక్కుల గోపాల్ యాదవ్, పండుగ శ్రీశైలం ముదిరాజ్, సిరగల్ల బాబు, వాపుల శ్రీనివాస్, దొంతి మహేష్ ముదిరాజ్, చెట్లపల్లి దత్తు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా లష్కర్ గూడ నూతన పాలక వర్గం ప్రమాణస్వీకారం

**అబ్దుల్లాపూర్మెట్ నీలగిరి వార్త:,**




లష్కర్ గూడ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం సోమవారం కొలువు దీరింది. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లచే ఎంపీవో దైవసాక్షిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వారు తమ బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సర్పంచ్ అల్లె ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల మరియు వీధి దీపాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాను" అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కరిమళ రాజు , వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు వివిధ పార్టీల నాయకులు పాల్గొని సర్పంచ్కు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ప్రమాణ స్వీకారాన్ని తిలకించేందుకు గ్రామస్తులు, రాజకీయ నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

# వ్యాపారులను వేదిస్తున్న పార్కింగ్ సమస్య

## - రోడ్ల మీద పార్కింగ్ తో ట్రాఫిక్ జామ్ లు అవుతున్నాయి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేటలో పార్కింగ్ సమస్య వ్యాపారులను వేధిస్తుంది. పట్టణంలో పలుచోట్ల దుకాణాల ముందు కార్లు గాని బైకులు గాని పార్కింగ్ చేసే స్థలం లేకపోవడం వలన వ్యాపారాలు దెబ్బతింటున్నాయని వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారు. పట్టణంలో 2000 సంవత్సరం తర్వాతనే కొత్త బస్టాండ్ వైపు విస్తరణ జరిగింది. అయితే ఈ ప్రాంతంలో విద్యానగర్ లో చాలా ఇరుకైన వీధులు ఉండటం వలన పార్కింగ్ పెద్ద సమస్యగా మారింది. ఏదైనా కారు పార్కింగ్ చేస్తే ట్రాఫిక్ జామ్ అవుతుంది. ఇటు కొత్తగా ఏర్పడే కాలనీలలో కూడా రోడ్లను ఆక్రమణ చేస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. పలుకుబడి డబ్బు ఉపయోగించి బహుళ అంతస్తుల భవనాల ముందు పార్కింగ్ స్థలం లేకుండా నిర్మాణాలు చేస్తున్నారు. భవనాల మెట్లు డ్రయినేజి కాలువల మీద నిర్మిస్తున్నారు. దీని మూలంగా పట్టణంలో ఎక్కడ కూడా పార్కింగ్ చేయడానికి స్థలము ఉండడం లేదు. జాతీయ రహదారి 65 సర్వీస్ రోడ్డుకు ఇరువైపులా కూడా పార్కింగ్ స్థలం లేకపోవడం వలన నిత్యం ట్రాఫిక్ జాములు అవుతున్నాయి. ఇక్కడ పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ వచ్చినప్పటికీ పార్కింగ్ కు స్థలం లేదు. కావున నిత్యము వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. పండుగల సమయంలో అండర్ పాస్ వద్ద నరకం కనిపిస్తుంది. పార్కింగ్ కు అనువుగా ఉన్న చోట హోటల్స్ , దుకాణాలు మంచిగా నడుస్తున్నాయి. కానీ పార్కింగ్ లేని చోట్ల వ్యాపారాలు దెబ్బతుంటున్నాయి. కూరగాయల మార్కెట్ లో నిత్యమూ ట్రాఫిక్ జామవుతుంది. అక్కడ వీధి వ్యాపారులు, అక్కడ రోజువారీగా సంపాదించే చిన్న చిన్న వ్యాపారస్తులు, రైతులు రోడ్డు పక్కన కూర్చొని కూరగాయలు అమ్ముతారు. అటువంటి చోట ఏదైనా చిన్న మినీ వ్యాన్ గాని ఆటో గాని కారు గాని ఆ రోడ్లో వెళ్తే భారీగా ట్రాఫిక్ జామ్ అవుతుంది. కొందరు దుకాణ దారులు పార్కింగ్ స్థలాన్ని ఆక్రమిస్తున్నారు. ట్రాఫిక్ సమస్య ఎక్కువగా



ఉండటం వల్ల స్థానికంగా వ్యాపారాలు దెబ్బతింటున్నాయి. పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు ఇప్పుడు కుడకుడ వైపు చూస్తున్నాయి అక్కడ కనీసం 1000 గజాల స్థలం దొరికితే గోడౌన్ లు గాని షో రూమ్ లు గాని ఏర్పాటు చేయాలని ఆలోచనలో ఉన్నాయి. కుడకుడ రోడ్లో 100 ఫీట్ల రోడ్డు త్వరలో నిర్మాణం కానుంది అని తెలుస్తుంది . క్రికెట్ గ్రౌండ్ ఎదురుగా కలెక్టరేట్ రోడ్డు కలుపుతూ ఖమ్మం రోడ్ వరకు 100 ఫీట్ల నిర్మాణం జరిగితే ఈ ప్రాంతం వ్యాపార కేంద్రంగా విస్తరించే అవకాశం ఉంది. షాపింగ్ మాల్స్ ఇటువైపు వచ్చే అవకాశం ఉందని తెలుస్తుంది. ఏదేమైనా భవిష్యత్తులో జరిగే నిర్మాణాలకు పార్కింగ్ స్థలం ఉండే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని లేకపోతే సూర్యాపేటలో వ్యాపారాలు దెబ్బతింటాయని, వ్యాపారస్తులే కాదు వాహనదారులకు కూడ కష్టాలు తప్పవని ప్రజలు అంటున్నారు.

# దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘ సమావేశం

**- బ్రాహ్మణ సంఘ భవన నిర్మాణం పూర్తి చేయించుకోవాలని తీర్మానం**

**- ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారాన్ని తీసుకోవాలి**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘాన్ని తరివితి గతిన పూర్తి చేయడానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సహకారాన్ని తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బ్రాహ్మణ సంఘం తీర్మానించింది. దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘ సమావేశం స్థానిక కోదండ రామాలయం నందు సోమవారం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సురభి కృష్ణమూర్తి మాట్లాడుతూ త్వరితగతిన సంఘ భవనాన్ని నిర్మించి మా కోరిక నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కుర్మేటి రవి ప్రసాద్ మాట్లాడుతూ బ్రాహ్మణ బంధువులకు చిన్నచిన్న కార్యక్రమాలు చేయించుకోవడానికి ఎక్కడ స్థలం లేనందున భవన నిర్మాణం గనక జరిగినట్లయితే అందులో కార్యక్రమాలు చేసుకునే అవకాశం ఉంది కనుక త్వరితగతిన భవనం నిర్మించాలని కోరారు .సంఘం కన్వీనర్ కుర్మేటి వంశీ కృష్ణ శర్మ మాట్లాడుతూ తప్పనిసరిగా శాసనసభ్యుల ద్వారా భవన నిర్మాణానికి సహకరిస్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ శర్మ కార్య నిర్వాహక అధ్యక్షులు గారపాటి భాస్కర్ శర్మ ఉపాధ్యక్షులు బహుగానం చంద్రశేఖర్ శర్మ మీడియా కార్యదర్శి గాదె గిరిధర్ రావు సహాయ కార్యదర్శి గంప ప్రవీణ్ కుమార్ కార్యవర్గ సభ్యులు సురభి ప్రభాకర్ శర్మ వెంకట్రావు నర హరి రావు సమన్వయకర్త వైద్యుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# అక్రెడిటేషన్ల జీవో 252ను సవరించాలి

**- గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ కు సూర్యాపేట జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

తెలంగాణ ప్రభుత్వం మీడియా జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల జారీ కోసం విడుదల చేసిన జీవో 252 ను సవరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా సమన్వయ కమిటీ సోమవారం గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు మాట్లాడారు. అక్రిడిటేషన్ల జీవో 252 లో అభ్యంతరాలను సవరించాలని సూచించారు. డెస్క్ జర్నలిస్టులకు, రిపోర్టర్లకు వేర్వేరు రకాల కార్డులు జారీ చేయడం పట్ల ఫెడరేషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. అదే విధంగా వార, పక్ష,మాస దినపత్రికల అర్హతకు సంబంధించి జారీ చేసిన నిబంధనలో మార్పులు తీసుకురావాలని కోరారు. వార పత్రికలకు కనీసం 45 సంచికలు పక్షపత్రికలకు కనీసం 22 సంచికలు, మాసపత్రికలకు కనీసం 11 సంచికలు సమర్పించాలన్న నిబంధనను తొలగించాలని కోరారు. ఈ విధానం పెట్టుబడిదారులకు మాత్రమే ఉపయోగపడుతుందని, న్యాయమైన జర్నలిస్టులను తొలి దశలోనే వృత్తికి దూరం చేసేందుకు ఈ జీవో తోడ్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దినపత్రికలు ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా(పీఆర్ జీఐ) నుండి సర్టిఫికెట్ దాఖలు చేయాలనే నిబంధన చేర్చడం పట్ల అభ్యంతరం తెలిపారు. కేబుల్ చానళ్ళకు విధించిన కఠినమైన నిబంధనను సడలించాలని సూచించారు. జీవో 252



పాత్రికేయులపై సెన్సార్షిప్ విధించినట్లుగా ఉందని వారు పేర్కొన్నారు. కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో సూర్యాపేట జిల్లా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పాల్వాయి జానయ్య, కో-కన్వీనర్లు ముషం హరి ప్రసాద్, లింగాల సాయిబాబా, తాందార్ పల్లి శ్రీనివాస్, నందిపాటి సైదులు, గూడపూరి ప్రభాకర్ (ప్రభు), కొంగల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలి

**- రాజేష్ మృతదేహానికి రీ పోస్టుమార్టం చేయాలి.**

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్రఅధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ**

**మునగాల: డిసెంబర్ 29**

మునగాల: మునగాలమండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గత ఎనిమిది రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలను ఎమ్మార్పీఎస్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ గోవిందు నరేష్ మాదిగ, సోమవారంసందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనలో ప్రధాన కారకుడు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డినే అన్నారు. కోదారు రాజేష్ నుండి ఫిర్యాదు స్వీకరించింది, ఈ కేసును దర్యాప్తు చేసింది ,కర్ల రాజేష్ ను చట్టవిరుద్ధంగా కస్టడీలోకి తీసుకున్నది, చట్ట విరుద్ధంగా చిత్రహింసలు పెట్టింది,అతనికి చనిపోయే పరిస్థితి తీసుకొచ్చింది చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డినే అన్నారు.అయితే ప్రధాన కారకుడుగా ఉన్న చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా కేవలం కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగం గారిని సస్పెండ్ చేయకపోవడం దారుణమైన చర్యను అన్నారు.కుల వివక్షతను పోలీసు ఉన్నతాధికారులు పాటిస్తున్నారని అన్నారు. చిలుకూరు ఎస్సై రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు కావడం వల్లే సస్పెండ్ చేయడం లేదు అని అన్నారు.తక్షణమే ఎస్ఐ సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయాలని అలాగే కర్ల రాజేష్ ఉంటది అని పనులైన నిపుణులైన ఫోరెన్సిక్ డాక్టర్లచేత పోస్టు మార్టం చేయించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను నెరవేరేంతవరకు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నిరాహార దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బొడ సునీల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మెస్ పి రాష్ట్రనాయకులు యాత్ర వీరస్వామిమాదిగ ఎంఎస్పి జిల్లా అధికారప్రతినిధి ఏపూరి రాజు మాదిగ ఎంఎస్పి రాష్ట్రనాయకులు యలమర్తి రాము మాదిగ, ఎం.ఎస్. పి.జిల్లాప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాత కోట్ల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మునగాల మండలం అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ,బరాకత్గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గుడిపాటి పెద్ద కనకయ్య మాదిగ, ఆకుపాముల గ్రామశాఖ అధ్యక్షులు తాళ్లపాక వీరబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులుమొలుగూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఆర్పిఎస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఈదీక్ష శిబిరానికి సంఘీభావం పలికిన నాయకులు బీసీ సంఘం నాయకులు గడ్డం లింగయ్య యాదవ్, బహుజన ఉద్యమాల మద్దతుదారుడు కుడుముల ఏడుకొండలు, ఈయొక్క దీక్షలకు సంఘీభావం మద్దతు తెలిపారు.



# యువ నాయకులు నేనావత్ అభిలాష్ నాయక్ జన్మదిన వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ - జ్యోతి ప్రసన్న ముద్దుల తనయుడు, యువజన కాంగ్రెస్ నాయకుడు నేనావత్ అభిలాష్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోల్ ముంతల్ పహాడ్ సర్పంచ్ రామావత్ సరస్వతి రవి నాయక్, గుర్రపు తండా సర్పంచ్ రామావత్ సేవా నాయక్, చింతకుంట్ల ఉపసర్పంచ్ కొర్రనాగరాజు నాయక్, సిఏపల్లి వార్డు సభ్యులు ఇస్లావత్ సురేష్ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి ఎండి ఖదీర్, పెద్దిశెట్టి మహేందర్, చేపూరి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి

**- ఉత్తర ద్వారా దర్శనం ద్వారా శ్రీ వైకుంఠనాధుని దర్శన ఏర్పాట్లు**

**- గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని అత్యంత సుందరంగా నిర్మించుతున్న గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 30 మంగళవారం వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఉత్తర ద్వారం నుండి వైకుంఠనాధుని దర్శనం ఉదయం 4:30 నుండి దర్శన ఏర్పాట్లను చేసి తీర్థ ప్రసాదాలు అందిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి దొడ్డి అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములతో నిర్మించినటువంటి దేవాలయం దినదినాభివృద్ధితో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మంగళవారం ఉత్తర ద్వారా దర్శనంతో పాటు జనవరి 14న గోదా రంగనాదుల తిరు కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా భక్తుల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాలను భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆలయ కమిటీ తెలిపారు.



# బార్ కౌన్సిల్ సభ్యుడుగా నామినేషన్ దాఖలు చేసిన సాముల రామిరెడ్డి

**- భారీగా పాల్గొన్న సాముల రామిరెడ్డి మద్దతుదారులు.**

**నీలగిరి వార్తహుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మాజీ సభ్యుడు,ప్రముఖ న్యాయవాది సాముల రామిరెడ్డి సోమవారం బార్ కౌన్సిల్ సభ్యుడుగా తమ మద్దతుదారులతో వెళ్ళి హైదరాబాద్ హైకోర్టు ప్రాంగణంలోని బార్ కౌన్సిల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. గడిచిన రెండు దశాబ్దాలుగా హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా పనిచేస్తూ బార్ అభివృద్ధి కొరకు, న్యాయవాదుల సమస్యల పరిష్కారాల కొరకు అహర్నిశలు కృషిచేసి హుజూర్ నగర్ లో జిల్లా కోర్టు స్థాయికి తీసుకువెళ్లిన ఘనత సాముల రామిరెడ్డి దక్కించుకున్నారు.2026 జనవరి 30వ, తేదీన జరగనున్న బార్ కౌన్సిల్ ఎన్నికల్లో సభ్యుడిగా పోటీ చేసేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా,ఇతర జిల్లాల నుంచి తమ మద్దతుదారులతో భారీగా తరలివచ్చి నామినేషన్ దాఖలు చేశారు.సాములరామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మద్దతుదారులు హైకోర్టు వద్ద ప్రచారం ఘనంగా నిర్వహించారు.



# యువ నాయకుడు నేనావత్ అభిలాష్ ను సన్మానించిన కవిత లచ్చిరాం నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ జ్యోతిల కుమారుడుయువ నాయకులు అభిలాష్ నాయక్ జన్మదిన పురస్కరించుకొని సూర్య తండా సర్పంచ్ నేనావత్ కవిత లచ్చిరాం నాయక్ ఆధ్వర్యంలో సోమవారం జన్మదిన వేడుకలను నిర్వహించి శాలువతో సన్మానించి పూలబోకి అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తు యువ నాయకుడు మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.



## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల అరెస్టు అప్రజాస్వామికం

### - చింతబ్బాయి సర్పంచ్ సర్పంచ్ అరెస్ట్

**దేవరకొండ నీలగిరి వార్త**

అరెస్టులతో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే సహించేది లేదని చింత బాయి మాజీ సర్పంచ్ నోముల మల్లేష్ యాదవ్ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరు కావడంతో కాంగ్రెస్ పార్టీ భయానికి లోనవుతుందని అందుకే కార్యకర్తలను అరెస్టులు చేస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఎన్ని అరెస్టులు చేసినా అదిరేది లేదని బెదిరేది లేదని ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమ పార్టీ బిఆర్ఎస్ తెలంగాణ తెచ్చిన కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. సోమవారం ఆయనను తెల్లవారుజామున ఇంటి అరెస్టు చేశారు.



## యువ నాయకులు నేనావత్ అభిలాష్ నాయక్ ను సన్మానించిన నేనావత్ నారాయణ నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ - జ్యోతి ప్రసన్న ముద్దుల తనయుడు, యువజన కాంగ్రెస్ నాయకుడు నేనావత్ అభిలాష్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ సూర్య తండా కాంగ్రెస్ పార్టీ నాయకుడు నేనావత్ నారాయణ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ నాయకుడు భవిష్యత్తు నాయకుడు మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేనావత్ నారాయణ నాయక్ ,మల్లేపల్లి జీవన్ రెడ్డి, బిక్కు నాయక్, లక్ష్మణ్ నేనావత్ నాయక్, బాలు నర్ర బాలు, తేజ ,చందర్ తదితరులు పాల్గొన్నారు.



## గడపగడపకు జననేత్రి కార్యక్రమానికి అపూర్వ స్పందనఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 29**

మునగాల గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ సోమవారం గ్రామంలో చేపట్టిన గడపగడపకు జననేత్రి కార్యక్రమానికి గ్రామస్తుల నుంచి అపూర్వ స్పందన లభించింది.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ,గ్రామంలో నెలకొన్న అన్ని రకాల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ఇంటింటికి వెళ్లి ప్రజల నుంచి సమస్యలను తెలుసుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపారు.ఈకార్యక్రమాన్ని హరిజన కాలనీ నుంచి ప్రారంభించినట్లు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులు ఈ కార్యక్రమానికి స్పందించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఆమె అన్నారు.గ్రామంలోని 14 వార్డుల్లో దశలవారీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి,సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో నల్లపాటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్, వార్డుసభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, ఉప్పుల జానకిరెడ్డి, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, ఉప్పుల యుగంధర్ రెడ్డి, గ్రామప్రజలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.





# అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి

- పాలమూరు- రంగారెడ్డి నిధులు కేటాయింపులో ప్రాజెక్టుపై రెండు ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేశాయి. - బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల సాధన కోసం అగ్ర పక్షం ఆధ్వర్యంలో పోరాటం చేయాలి.- అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలి.
- కాంగ్రెస్ ఎన్నికల హామీలు వెంటనే అమలు చేయాలి.
- పాత పద్ధతిలో ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి.
- యూరియా యాప్ విషయంలో ప్రభుత్వం పునరాలోచనా చేయాలి.
- యూరియా కొరత నివారించాలి.

సిపిఐ(ఎం )సూర్యాపేట జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి, జాన్ వెస్లీ

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కాలం ఎల్లతీస్తున్నారని, ఆరోపణలు కాకుండా ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జివివి గార్డెన్ లో జరిగిన సిపిఐ (ఎం )సూర్యాపేట జిల్లా విస్తృత సాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు కేటాయించడంలో రెండు ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేశాయని ఆరోపించారు. ఈ రెండు ప్రభుత్వాలు కూడా 32వేల ఓట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. ఇంకా 42 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాల్సి ఉందన్నారు. భూ సేకరణ, కాలువల నిర్మాణం, భూములు కోల్పోతున్న నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. బీసీలకు42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల విషయంలో వివక్షత లేకుండా అర్హులైన వారందరికీ అక్రిడిషన్స్ కార్డులు ఇవ్వాలన్నారు. ఏ ఒక్క జర్నలిస్టుకు నష్టం కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000 రూపాయలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులైన పేదలందరికీ ఇవ్వాలన్నారు. మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పిన హామీ కూడా అమలు కాలేదు అన్నారు. పాత పద్ధతిలో ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి విబి జీరాంజి పేరు పెట్టడం మహాత్ముని అవమానించడమేనని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టానికి 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుండగా బిల్లులో మార్పు తీసుకురాటం మూలంగా60 శాతం కేంద్ర ప్రభుత్వం,40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పడం అర్థం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలపైన భారం కలిగించే ఈ చర్యలను వెంటనే వెనుక తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో లక్షల మంది ఉపాధి హామీ ద్వారా ఉపాధి పొందుతున్నారని, వారి నోటిలో మట్టి కొట్టి విధంగా ఇలాంటి చర్యలకు పాల్పడడం సమంజసం కాదన్నారు. యూరియా బుక్ చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని చెప్పడం మూలంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యాప్ డౌన్లోడ్ కాక పోవడంతో రైతులు యూరియాను బుక్ చేసుకోలేక పోతున్నారని అన్నారు. అనేకమంది గిరిజనులు, నిరక్షరాశులయిన రైతులు యాప్ ద్వారా యూరియా పొందటం సాధ్యం కాదన్నారు. ప్రభుత్వం తక్షణమే పాత పద్ధతిలో యూరియాను అందించాలని కోరారు. ఇప్పటికే గ్రామాలలో యూరియా కొరత ఉందని, ప్రభుత్వం తక్షణమే రైతాంగానికి కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచాలన్నారు.





**ప్రశ్నించే గొంతు నొక్కుతున్న కేంద్ర ప్రభుత్వం**

సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డిలి కేంద్రంలో మూడవసారి అధికారంలో కొచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కుతూ అప్రజా స్వామీక పరిపాలన కొనసాగిస్తుందని ఆరోపిం చారు. బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేస్తున్న మతోన్మాద చర్యలను ప్రశ్నించిన వారిపై దాడులు, అక్రమ కేసులు, ఎన్కౌంటర్ల ద్వారా అణిచివేస్తుందన్నారు. ఇటీవల సామాజిక కార్యకర్త అనాథా శ్రమం నిర్వాహకులు మాజీ మావోయిస్టు గాదె ఇన్నయ్యను ఎన్ ఐ ఏ అధికారులు అక్రమం పద్ధతిలో అరెస్టు చేశారని ఈ అరెస్టును తీవ్రంగాఖండిస్తున్నామన్నారు. సామాజిక సమస్యలపై స్పందించే వ్యక్తు లను అరెస్టు చేయడం, భావ వక్రీకరణ స్వేచ్ఛపై జరిగిన దాడిగా భావిస్తున్నా మన్నారు. ప్రజాస్వామిక వాదులందరూ ఈ అరెస్టును ఖండించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలిందన్నారు. గ్రామీణ ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికార ప్రతిపక్ష పార్టీలు మద్యం, డబ్బు విచ్చలవిడిగా కుమ్మరించి గెలిచాయన్నారు. ఎన్నికల్లో ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన ప్రజలు సిపిఐ (ఎం) కు అత్యధికంగా ఓట్లేసి గెలిపించారని వారికి సిపిఐ (ఎం )పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ విస్తృతస్థాయి సమావేశం ప్రారంభానికి ముందు ప్రారంభ సూచికంగా సిపిఐ (ఎం )పతాకాన్ని సిపిఐ (ఎం) సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఘనంగా సన్మానించారు. సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ విస్తృత స్థాయి సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఐ (ఎం )రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, నాగారపు పాండు, పారేపల్లి శేఖర్ రావు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాల కార్యదర్శిలు, ప్రజా సంఘాల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారశాల అభివృద్ధికి కృషి చేస్తా

### - తాడువాయి గ్రామసర్పంచ్ కొలిశేట్టి రాంబాయమ్మ బుచ్చిపాపయ్య.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 29**

మునగాల:ప్రతీ విద్యార్థికి పారశాల స్థాయిలో నాణ్యమైన విద్య అందాలన్న సంకల్పంతో ప్రాథమిక విద్యా బలోపేతానికి కృషి చేస్తానని సర్పంచ్ కొలిశేట్టి రాంబాయమ్మ బుచ్చి పాపయ్య పేర్కొన్నారు.మండలపరిధిలో తాడ్వాయి గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నతపారశాలను సందర్శించి మాట్లాడారు,అనంతరం పారశాల ఉపాధ్యాయులు సర్పంచ్ కొలిశేట్టి రాంబాయమ్మ బుచ్చి పాపయ్య లకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా వ్యవస్థను అన్నీ విధాలుగా అభివృద్ధి చేయడమే తన ముందుకున్న ప్రధాన లక్ష్యమని చెప్పారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కోదాడ ఎమ్మెల్యే యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో నియోజకవర్గ స్థాయి లో విద్యా ప్ర మాణాల మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపడుతానని తెలిపారు. ప్రాథమిక విద్యపై ప్రత్యేక దృష్టి సారించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఉపాధ్యాయులు ఎదు ర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కరించడానికి ఎమ్మెల్యే యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు .ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశేట్టి బుచ్చి పాపయ్య,ఉపసర్పంచ్ సైదులు, మహిళాసంఘంఅధ్యక్షురాలు జిల్లేపల్లి సైదమ్మ, పారశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# “ముగిసిన శీతాకాల ప్రత్యేక శిబిరం

# “హాజరైన కోదాడ డి.ఎస్.పి ఆర్ శ్రీనివాస్ రెడ్డి

- యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుతోపాటు సేవా కార్యక్రమాలుచేయాలి
- ఎన్.ఎస్.ఎస్.విభాగానికి ధన్యవాదాలు తెలిపిననరసింహపురం గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 29**

మునగాల:మునగాలమండలపరిధిలో కె.ఆర్.ఆర్.ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలోని ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో మునగాల మండలం నరసింహాపురం గ్రామంలో శీతాకాలపు ప్రత్యేక శిబిరం సోమవారం ముగిసింది. వారం రోజులుగా ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమం ముగింపు కార్యక్రమానికి గ్రామసర్పంచ్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా కోదాడ డి.ఎస్.పి. ఆర్. శ్రీనివాసరెడ్డి హాజరై ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్నున్ను ఉద్దేశించి మాట్లాడారు.యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుతోపాటు పల్లెలను దత్తత తీసుకొని జాతీయ సేవా పథకం ద్వారా గ్రామాలలో సేవా కార్యక్రమాలు, అభివృద్ధి సర్వేలు, శ్రమదానం, చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గత వారం రోజులుగా గ్రామంలో చేసిన సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ శిబిరాల ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ, నాయకత్వపు లక్షణాలు, సమాజ రక్షకులుగా తయారవుతారని, చదువుతూనే ఉత్తమ పౌరులుగా ఈ శిబిరాల ద్వారా తయారు కావచ్చు అన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా, సెల్ఫోన్ కి బానిసలు కాకుండా, విద్యార్థులు హెయిర్ స్టైల్ ని కూడా పద్ధతిగా ఉంచుకోవాలని, విద్యార్థులు సమయపాలన పాటించాలని, అసాంఘిక కార్యకలాపాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఎన్ఎస్ఎస్ పరేడ్లో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో రణబోతు పిచ్చిరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్, నీలా సత్యనారాయణ. పంచాయతీకార్యదర్శ వెంకటేశ్వర్లు,ఎన్.ఎస్.ఎస్. సేవకులు,





గ్రామపంచాయతీ పాలవర్గసభ్యులు,షేక్ అజీజ్ మియా,అశ్విని,నరేష్, కామేశ్వరి, బిక్షం,గ్రామయువకులు, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# 37 ఏళ్ల తర్వాత కలిసిన నేలకొండపల్లి అరవింద స్కూల్ మిత్రులు

- మళ్లీ మోగిన 'బడి' గంట.. మురిసిన చిన్ననాటి ముచ్చట్లు
- ఉల్లాసంగా, ఉత్సాహంగా 1988 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం
- గుర్తు పట్టలేనంతగా మారావంటూ సరదా వ్యాఖ్యలు
- చిన్నపిల్లలై ఆడిపాడిన 50 ఏళ్ల మిత్రులు
- ఆపదలో అండగా ఉంటామని ప్రతిజ్ఞ.. మృతులకు ఘన నివాళి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 29:**

సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకున్న ఆ బాల్య మిత్రుల మోముల్లో ఆనందహేల వెల్లివిరిసింది. నాడు తరగతి గదిలో పుస్తకాల సంచులు మోసిన భుజాలు.. నేడు కుటుంబ బాధ్యతలతో బరువెక్కినా, చిన్ననాటి స్నేహితులను చూడగానే ఆ బరువునంతా మరిచి తేలికపడ్డాయి. మూడున్నర దశాబ్దాల (37 ఏళ్లు) తర్వాత కలుసుకున్న ఆత్మీయ నేస్తాలు.. పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సంబరపడిపోయారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని అరవింద స్కూల్‌లో 1988వ సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఖమ్మంలోని సూర్యతేజ హోటల్‌లో ఆద్యంతం కోలాహలంగా సాగింది. దూర ప్రాంతాల్లో స్థిరపడిన మిత్రు లంతా ఈ వేడుక కోసం ఒకే వేదికపైకి చేరారు.



**ఒరేయ్.. నువ్వేనా?'**

సుమారు 37 ఏళ్ల క్రితం వీడ్కోలు తీసుకున్న మిత్రులు.. మళ్లీ ఇన్నాళ్లకు కలుసుకోవడంతో ఆ ప్రాంగణమంతా భావోద్వేగంతో నిండిపోయింది. జీవితంలో వివిధ హోదాల్లో స్థిరపడిన మిత్రులు ఒకరినొకరు చూసుకుని సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. కొందరి రూపాలు గుర్తుపట్టలేనంతగా మారిపోవడంతో.. "ఒరేయ్.. నువ్వేనా? అప్పుడు అలా ఉండేవాడివి.. ఇప్పుడు ఇంతలా మారిపోయావేంటిరా?" అంటూ ఆప్యాయంగా పలకరించు కున్నారు. పేర్లు చెప్పి పరిచయం చేసుకుంటూనే ఆలింగనం చేసుకున్నారు.

**దువ్వెనలతో పనే ముందిలే..!**

వయసు రీత్యా వచ్చిన మార్పులపై ఒకరిపై ఒకరు వేసుకున్న జోకులు నవ్వులు పూయించాయి. ముఖ్య ంగా బట్టతల వచ్చిన మిత్రులను ఉడికి స్తూ.. "ఒకప్పుడు జేబులో దువ్వెన లేనిదే బయటకు వచ్చేవాళ్ళం కాదు.. ఇప్పుడు అసలు దువ్వెనతో పనే లేకుండా పోయింది," అంటూ సరదాగా సెటైర్లు వేసుకున్నారు. ఉదయం నుంచి సాయ ంత్రం వరకు వయసును మర్చిపోయి, చిన్నపిల్లల్లా ఆడిపాడుతూ మైమరిచి పో యారు.

**ఆపదలో తోడుగా..**

కేవలం ఆనం దం కోసమే కాకుండా, ఒకరికి ఒకరు అండగా నిలవాలనే గొప్ప నిర్ణయాన్ని కూడా ఈ వేదికగా తీసుకున్నారు. మిత్ర బృందంలో ఎవరికి ఆపద వచ్చినా, ఆర్థికంగా గానీ, మానసికంగా గానీ తక్ష ణమే స్పందించి సహాయ సహకారాలు అందించుకోవాలని ఏకగ్రీవంగా నిర్ణయిం చారు. ఇకపై ప్రతి ఏటా ఇలాగే కలుసు కోవాలని, స్నేహ బంధాన్ని మరింత బలపరుచుకోవాలని నిశ్చయించు కున్నారు.

**మిత్రులకు అశ్రునివాళి**

ఈ ఆనంద సమయంలోనే.. తమ మధ్య లేని మిత్రులను తలచుకొని వాతావరణం కాసేపు మౌనంగా మారింది. అకాల మర ణంతో దూరమైన సోమశేఖర్, వీరబాబు, వెంకటేశ్వర్లు, బెనర్జీ, రమణ కుమార్ ల స్మృతులను గుర్తుచేసుకుని ఘనంగా నివా ళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహించిన నిర్వాహకులను మిత్రు లందరూ ప్రత్యేకంగా అభినంది ంచారు. గ్రూపు ఫొటోలతో ఈ మధుర జ్ఞాపకాలను పదిలపరుచుకున్నారు.

# రైతులకు యూరియా కష్టాలు - ఆన్‌లైన్ చిక్కులతో ఆగుతున్న పంపిణీ

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో సాగు పనులు ఊపందుకుంటున్న తరుణంలో రైతులకు యూరియా కష్టాలు మొదలయ్యాయి. ప్రస్తుతం నాట్లు వేసే సమయం కావడంతో పొలాలకు యూరియా ఎంతో అవసరం. అయితే, యూరియా పంపిణీలో ఆన్‌లైన్ సమస్యలు అడ్డుపడుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆన్‌లైన్ పోర్టల్ తెరుచుకోవడం లేదని వ్యవసాయ అధికారులు చెబుతుండగా, ఆన్‌లైన్ నమోదు పూర్తి కాకుండా యూరియా ఇచ్చే ప్రసక్తే లేదని సొసైటీ సిబ్బంది ఖరాకండిగా చెబుతున్నారు. మరోపక్క వర్షాలకు అనుగుణంగా నాట్లు వేసేందుకు సిద్ధమైన రైతులు యూరియా దొరక్క అగచాట్లు పడుతున్నారు. అధికారులు, సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడంతో గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు చేతికి వచ్చే కీలక సమయంలో ఇలాంటి సాంకేతిక కారణాలతో ఆలస్యం చేయడం తమను నష్టాల్లోకి నెట్టడమేనని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఆన్‌లైన్ సమస్యను పరిష్కరించి రైతులకు సకాలంలో యూరియా అందేలా చూడాలని మండల రైతాంగం కోరుతోంది.



# ఆరోగ్యం బీమాపై జీఎస్టీ రద్దు చేయాలి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ బ్యాంకు రిటైర్ ఫెడరేషన్ టిబిఆర్ఎఫ్ ఆల్ ఇండియా రిటైర్ ఫెడరేషన్ ఏఐబిఆర్ఎఫ్ దాదాపుగా 100 బ్యాంకర్స్ పదవి విరమణ పొందిన వారు సంయుక్తంగా చేపట్టిన ధర్నా లో స్టేట్ అధ్యక్షులు కార్యదర్శులు లక్ష్మణ్ యంవి. రమణ వరంగల్ అధ్యక్షులు మదూరి గణేష్ పోచమ్మ సెంటర్లో బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ పదవి విరమణ పొందిన వారు హక్కుల సాధనకై కేంద్ర ప్రభుత్వం కొన్ని సంవత్సరాల నుండి పెండింగ్ ఉన్న బకాయిలను 20 సంవత్సరాలుగా సెంట్రల్ ఏఐబిఆర్ఎఫ్ స్టేట్ టి ఆర్ బి ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ లకు ఫైనాన్స్ మినిస్టర్ మరియు సెక్రెటరీ డిఎఫ్ఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఐబిఏ కు ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చిన స్పందన కరువైంది కనుక వెంటనే ఈ క్రింద తెలిపిన డిమాండ్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాలకు తెలిపే విధంగా అన్ని జిల్లాలలో నిరసనలు వ్యక్తం చేశారు పింఛను రివిజను వెంటనే చేయాలి ఆరోగ్య భీమా ప్రీమియం పై జిఎస్టి రద్దు చేయాలి. పాత పింఛను పథకం బ్యాంకు ఉద్యోగులందరికీ అమలు చేయాలి ప్రైవేట్ బ్యాంకుల రిటైరీలకు ఎక్స్గ్రేషియా చెల్లించాలి. బ్యాంక్ రిటైరీ సంఘాలతో ఐ బి ఏ సంప్రదింపులు జరపాలి ఐబీఏ కుంటి సాకులు మానండి పింఛను రివిజన్ చేయండి స్పెషల్ అలవెన్సు పై పింఛను చెల్లించాలి పింఛను రివిజను జరిగేదాకా ఈ పోరాటం మా న్యాయమైన కోర్కెలు వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఆలిండియా లేవాలో నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ లో 17 బ్యాంకులకు సంబంధించిన నాయకులు కరుణాకర్ సత్యం కమలాకర్ మనోహర్ సోమ శ్రావణ్ ప్రభాకర్ కామేశ్వరరావు, యాదగిరి, టీ. వెంకటేశ్వర్లు జి. విద్యాసాగర్, రవిబాబు, గోపాల్ రెడ్డి ఇతరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# అర్చక. ఉద్యోగుల సంఘం సమావేశాన్ని విజయవంతం చేయాలి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జిల్లా అర్చక ఉద్యోగుల సంఘం సమావేశాన్ని విజయవంతం చేయాలని వరంగల్ నగర పట్టణము అర్చకుల లంక శివకుమార్ శర్మ. తనుగులు అనిల్ శర్మ పిలుపునిచ్చారు 02-01-2026 శుక్రవారం రోజున మడికొండలో శ్రీ రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో అర్చక. ఉద్యోగ సదస్సు. ధూప దీప నైవేద్య అర్చకులతో కలిపి అర్చక సదస్సు నిర్వహించడం జరుగుతుంది గత ఐదు సంవత్సరాలుగా అర్చక. ఉద్యోగుల సమస్యలన్నీ పెండింగ్లో ఉన్నాయని క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం అర్చక ఉద్యోగులను నియామకం చేయాలని కాంట్రాక్ట్ బేసిక్ లో ఉన్న వాళ్లను అవుట్సోర్సింగ్ ఉన్న వాళ్ళని పర్మినెంట్ చేయాలని భావన తోటి అలాగే ధూపదీప నైవేద్యం అర్చకులకు జీతాలు పెంపుదల ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుంది అలాగే 577 +ూ ను సవరించాలి 125 +శీ ను ఎత్తివేయాలి.. ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి అర్చకులు. ఉద్యోగులు. ఈ సమావేశానికి తరలిరావాలని విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో జాగర్లపూడి రామ శర్మ. జాగర్లపూడి అయ్యప్ప శర్మ తిరుమల శ్రీధరాచార్యులు కొత్తపల్లి నిఖిల్ శర్మ రాపాక జగన్మోహన్ శర్మ రంగరాజు శ్యాంసుందర్రావు విక్రమ్. లక్ష్మి. సాగర్ పాల్గొన్నారు02-01-2026 రోజు సమావేశానికి ముఖ్య అతిథులుగా అర్చక ఉద్యోగ జేూజ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ .తనువుల రత్నాకర్ శర్మ . ఱఎ= శర్మ. తాండూరి కృష్ణమాచార్యులు హాజరవుతారని తెలిపారు.



# యూరియా సబ్సిడీ ఎత్తివేసేందుకే స్లాట్ బుకింగ్ విధానం

- రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేయడం తగదు.
- ఎంసిపిఐ ఆియురి వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

యూరియా పై రైతులకు ఇచ్చే సబ్సిడీ ఎత్తివేసేందుకు స్లాట్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఈ విధానానికి స్వస్తి పలకకపోతే రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఎంసిపిఐఖి యురి వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ హెచ్చరించారు. సోమవారం నల్లబెల్లి మండల కేంద్రంలో ఎంసీపీఐ (యు) మండల ముఖ్య కార్యకర్త సమావేశం దామ సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . రైతులకు ఎరువులు సకాలంలో అందక ఈ ఏడాది అష్ట కష్టాలు పడ్డాడని , ఇది చాలదన్నట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మరింత ఇబ్బందులకు గురి చేసే విధంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చారని మండిపడ్డారు . ఈ విధానంతో రైతులు తీవ్రంగా నష్టపోనున్నారని అన్నారు . పట్టా ఉన్న భూములకే యూరియా సరఫరా చేస్తామని షరతులు విధించడం సరికాదన్నారు. ఈ విధానంతో వ్యవసాయరంగాన్ని మరింత నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందన్నారు .గిట్టుబాటు ధర రాక పెట్టిన పెట్టుబడి రాక పంటల దిగుబడి తగ్గిపోయి యావత్ రైతాంగం తీవ్ర నష్టాలు ఊబిలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ పరిస్థితుల్లో రైతులకు ఎరువులు , పురుగుమందులు సకాలంలో అందించకుండా ప్రభుత్వాలు రైతులకు షరతులు విధిస్తూ స్లాట్ బుకింగ్ విధానం తీసుకురావడం హేయమైన చర్య అన్నారు. రైతాంగ వ్యతిరేక చర్యలకు ప్రభుత్వాలు పాల్పడితే పతనం తప్పదు అన్నారు .ఈసమావేశంలో ఎంసిపిఐఖియురి రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న , కుసుంబ బాబూరావు , డివిజన్ కార్యదర్శి ఎండి రాజా సాహెబ్ , సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి పాల్గొన్నారు .



# మేడారం సమ్మక్క - సారలమ్మ అభివృద్ధి పనులు అద్భుతంగా ఉన్నాయి

- గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈసారి మహా జాతర నిర్వహణ 200 ఏళ్లు పాటు చెక్కుచెదరకుండా నిలిచేలా గెద్దెల శాశ్వత పునర్నిర్మాణం మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి మొత్తం 251 కోట్లతో మేడారం సమగ్ర అభివృద్ధి గద్దెల విస్తరణకు 101 కోట్లు 4000 టన్నుల గ్రానైట్ తో గద్దెలకు ప్రాంగణ నిర్మాణం 750 మంది కోయ వంశీయుల పేర్ల పేర్లకు సంబంధించిన 7,000 పైగా శిల్పాలు 930 ఏళ్ల కొయ్యల తాళపత్ర గ్రంధాల ఆధారంగా శిల్ప రూపకల్పన 46 స్తంభాలతో 271 చ. మీ విస్తరణలో ప్రకారం 8 స్తంభాలతో వృత్తాకారం గద్దె నిర్మాణం 40 అడుగుల వెడల్పుతో 3 స్వాగత తోరణాలు 30 అడుగుల వెడల్పుతో 5 స్వాగత తోరణాలు 50 అడుగుల వెడల్పుతో ప్రధాన స్వాగత తోరణం బండారి మరి వెదురు వేప ఇప్ప తదితర 12 రకాల పవిత్ర వృక్షాలు 140 రకాల ఆయుర్వేదిక్ మొక్కలు నాటుతున్నారు పూజార్ల సంఘం ఆమోదంతో అన్ని పనులు నాణ్యతలో ఎక్కడ రాజీలేదు రోజువారి సమీక్షలు జనవరి 28 31 వరకు మహా జాతర కోటి మందికి పైగా భక్తులు తరలివచ్చి అంచనా మేడారం స్థానిక శాసనసభ్యులు మంత్రివర్యులు సీతక్క ప్రభుత్వ సలహాదారుడు వేమనందరెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపడం జరిగింది అని అన్నారు.




# ప్రముఖ హేతువాది అంబాల కన్నుమూత

- కుప్పకూలిన నిలువెత్తు మానవత్వం
- జీళ్ల చెరువులో విషాదఛాయలు
- నేడు అంత్యక్రియలు నివాళులర్పించిన పలువురు ప్రముఖులు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, డిసెంబర్ 29:**

మానవత్వం సంతరించుకున్న ప్రముఖ హేతువాది అంబాల నరసయ్య(95) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఆయన కన్నుమూశారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన అంబాల లక్ష్మమ్మ పిచ్చయ్య దంపతులకు ముగ్గురు సంతానంలో నరసయ్య రెండవ వాడు. మృతుడు అంబాల నరసయ్యకు భార్య నరసమ్మ, కుమారులు సత్యనారాయణ రాము విజయభాస్కర్ కుమార్ సుజాతలు ఉన్నారు. స్వతహాగా ఆయన గొప్ప ఆస్తికవాది. గ్రామంలో దక్షిణ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మాణంలో ఆయన క్రియాశీలక పాత్ర ఎంతగానో ఉంది. దేవాలయ పునాదులలో ఆయన గుర్తులు మరువలేనివి. నూ నూగు మీసాల వయసులోనే నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమంలో తన చురుకైన పాత్ర పోషించారు. ఆర్థిక వాదిగా ఉన్నటువంటి ఆయన సైన్స్ పట్ల ఆకర్షితులై అనేక పుస్తకాలు చదివి ప్రశ్నించే తత్వానికి మారిఒడు. కార్యక్రమంలో ఆయన కరుడు గట్టిన హేతువాదిగా ప్రజల మన్ననలు పొం దారు. మూఢనమ్మకాలను నిరసిస్తూ ఆకర్షితులయ్యారు. గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారు పాఠశాల నిర్మాణంలో ఆనాటి ఉపాధ్యాయుడు గోపగాని సత్యం సార్ తో కలిసి పాఠశాలను ఎంతో అభివృద్ధి చేయించారు. మూగజీవ్వాలంటే అమితమైన ప్రేమ గల ఆయన వాటికోసం ఒక వెటర్నరీ హాస్పటల్ కూడా నిర్మింపచేశారు. ఆనాడు తన గ్రామంలో ఒక కులాన్ని వెలివేసే క్రమంలో అడ్డుకొని ఆ కులానికి అండగా నిలిచి తన మానవత్వాన్ని చాటారు. అంబాల నరసయ్య అంటే మానవత్వానికి ప్రతిరూపమని గ్రామస్తులు భావిస్తారు. కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొంటూనే గ్రామ అభివృద్ధిలో తనదైన శైలిలో ముద్రవేశారు. జిల్లాలో హేతువాద ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయటంలో ఆయన కృషి ఎనలేనిది. ఆనాడు హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షులు కత్తి పద్మారావు తో కలిసి జిల్లాలోని అనేక గ్రామాలలో హేతువాద సంఘం సభలు సమావేశాలు నిర్వహించి శిక్షణ తరగతులు నిర్వహించారు. హేతువాద సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా రాష్ట్ర కమిటీ లో ప్రధాన పాత్ర పోషిస్తూ ఉద్యమాన్ని ఉరుకులు పెట్టించారు. ఆనాటి హేతువాద సంఘం అధ్యక్షులు రాధాకృష్ణ వల్లంపాటి నాగేశ్వరరావు తదితరుల నాయకత్వంలో ఆయన పనిచేస్తూ తమ గ్రామంలో మూడు దఫాలుగా శిక్షణ తరగతులు సమావేశాలు నిర్వహించారు గైకొల్లాయపల్లి గ్రామంలో చూస్తుండగానే మంటలు చలరేకటం ఆ గ్రామస్తులు భయభ్రాంతులకు గురై గ్రామానికి దూరంగా ఉండటం లాంటి సంఘటనలకు చలించి పోయి రాష్ట్ర నాయకత్వాన్ని ఆ గ్రామానికి తీసుకువచ్చి మూడనమ్మకాలను పటాపంచలు చేశారు. ఆయన నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి నేటి వరకు హేతువాదిగా ప్రజలలో కలిసి మమేకమయ్యారు. ఆయన మృతి ఉద్యమా నికి తీరని లోటని పలువురు హేతువాద ప్రముఖులు పేర్కొన్నారు. నేడు జీళ్ళచెరు వులో అంతిమ వీడ్కోలుఅంబాల నరస స్వ గ్రామమైన జీళ్ళచెరువులో ఆయన అం తమే వీడ్కోలు కార్యక్రమం నిర్వహించ నున్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## పారిశుద్ధ్య కార్మికులకు చలి కోట్లు పంపిణీ చేసిన

- స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 28 డివిజన్ లోని పారిశుద్ధ్య కార్మికులకు చలి కోట్ల తో పాటు తమ సొంత ఖర్చులతో మంకీ క్యాపు లను సోమవారం స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ పంపిణి చేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలను గుర్తించి చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బల్దియా వారు చలి కోట్లను మేము మంకీ క్యాపు లను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరి ఇన్స్పెక్టర్, జవాన్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ట్స్ కళాశాలలో ప్లేస్మెంట్ డ్రైవ్ 30, 31 తేదీల్లో

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ సుబేదారి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ అటానమస్, కాకతీయ యూనివర్సిటీ, సుబేదారి కళాశాల ట్రైనింగ్ , ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్ యూజీ, పీజీ విద్యార్థుల కోసం డిసెంబర్ 30 , 31, తేదీలలో రెండు రోజుల పాటు ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ప్లేస్మెంట్ డ్రైవ్లో 1. కె 12 టెక్నో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, హైదరాబాద్లోని ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ కోసం పేరెంట్ రిలేషన్షిప్ ఆఫీసర్ పోస్టులకు ఎంపికలు నిర్వహించనుంది. 2. అనుదీప్ ఫౌండేషన్ ద్వారా ప్రముఖ ఐ టి ఎస్ సంస్థల్లో వివిధ ఐటీ నాన్–ఐటీ ఉద్యోగాల కోసం శిక్షణ అనంతరం నియామకాలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి అదే రోజుల్లో నమోదు ప్రక్రియ చేపడతారు. అర్హతలు: –ఫైనల్ ఇయర్ పూర్తిచేసిన లేదా చదువుతున్న యూజీ, పీజీ విద్యార్థులు – మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు – కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్లేస్మెంట్ డ్రైవ్లో తప్పనిసరిగా పాల్గొని ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సూచించారు.

## గోపాల్పూర్ రోడ్డులో ఆక్రమణల తొలగింపు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గోపాల్పూర్ క్రాస్ రోడ్ నుంచి గోపాలపురం వెళ్లే మార్గంలో ట్రాఫిక్ అడ్డంకులను తొలగించేందుకు హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతారెడ్డి ఆధ్వర్యంలో రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన సైన్ బోర్డులు, అక్రమ షెడ్డులను సిబ్బంది తొలగించారు. ఈ మార్గంలో వాహనాల రద్దీ విపరీతంగా పెరగడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని గుర్తించిన పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నారు.




## ఏ వలువల విలువలు తెలుసుకోండి

- స్వేచ్ఛ..అంటే అర్ధనగ్న ప్రదర్శన కారాదు

- రచన: లక్ష్మీ మదన్

గజ్వేల్,డిసెంబర్29 నీలగిరి వార్త.

ఇంటి నుండి క్రమశిక్షణ మొదలవుతుంది. బాల్యంలో తల్లి మార్గదర్శి. ఆమె ఏం చెప్పినా పిల్లలు తప్పకుండా పాటిస్తుంటారు. ఆ తర్వాత తండ్రి పాలనలో పిల్లలు ఎన్నో నేర్చుకుంటున్నారు. ఇది మన భారతీయ సంస్కృతి. విద్య, వినయం, వస్త్రధారణ ఇవన్నీ ముందుగా తల్లి ద్వారా పిల్లలు నేర్చుకుంటారు. ముఖ్యంగా పిల్లలు తల్లిని గమనిస్తుంటారు. ఆమె కట్టు బొట్టును ఇష్టపడతారు. ఏమరు పాటులో ఎప్పుడైనా తల్లి ముఖంలో బొట్టు కనబడకపోతే చిన్నారి చేతులతో బొట్టు తెచ్చి పెడతారు. ఇది అందరికీ అనుభవమే. చీర కొంగు కాస్త పక్కకు జరిగితే, ఆ బిడ్డడు ముఖ్యంగా మగ పిల్లవాడు తల్లి కొంగు సరి చేస్తాడు. వాడికి తెలియకుండానే తల్లి బాగుండాలి అని కోరుకుంటాడు. ఇవన్నీ ఏ రాజ్యాంగం లోనూ రాసి ఉండవు. కాలక్రమేణా నేర్చుకుంటున్నాము. అనాదిగా ఆకులు కట్టుకున్న మనిషి మెల్లమెల్లగా వస్త్రాలను ధరించడం ఎలా నేర్చుకున్నాడో ,అలాగే నెమ్మదిగా ఈ తరంలో కొందరు ముందుకు వెళ్లకుండా మళ్లీ ఆదిమానవుడి వైపు వెళ్ళిపోతున్నారు. స్వేచ్ఛ అనేది ఒకరు ఇస్తే వచ్చేది కాదు. మనకి మనం నియంత్రించుకునేది. 'నీ ఇష్టం వచ్చినట్లుగా ఉండు' అని చెప్తే, పరిమితులు దాటి ఉండమని చెప్పడం కాదు. నువ్వు ఎలా ఉండాలో నిర్ణయించుకోవాలి అని అర్థం. నీ శరీరాన్ని నలుగురిలోకి వెళ్ళినప్పుడు ఎలాంటి దుస్తులతో అలంకరించు కోవాలి అనేది ఆలోచించుకోవాలి. నలుగురిలోకి వెళితే నీకు నచ్చిన బట్టలు కాదు కట్టు కోవాల్సింది. ఏ వలువ ధరిస్తే విలువ పెరుగుతుందో అది ఆలోచించు కోవాలి. అలాగని చీరలే కట్టుకోవాలి అనే సిద్ధాంతం ఎక్కడా లేదు. నిండుగా ఉన్న ఏ వస్త్ర ధారణ ఏదైనా స్త్రీకి అందమే! ఇంట్లో తల్లిదండ్రులకు కూడా పిల్లల వస్త్రధారణ గురించి చెప్పే హక్కు లేదు అనడం ఎంతవరకు సబబు? రేపు ఆ పిల్లలు ఏ విధంగానైనా నష్టపోతే తల్లిదండ్రులకే కదా బాధ కలిగేది. ఇలా మాట్లాడిన వాళ్లు వచ్చి రక్షణ కల్పిస్తారా? కొందరు వితండ వాదనలు చేస్తారు.

## భగవంతుడా మూగ జీవాల ఆత్మ ఘోష వినేదెవరు





-ఎమూగ జీవాల మరణం వెనుక మర్మమేమిటి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కలకలం రేపిన మూగజీవాలు సజీవ దహనమైన ఘటన తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద మూగ జీవాల మరణ వార్త.. అర గంట వ్యవధిలోనే 450 మూగ జీవాల మృత్యువాత.కుట్ర జరిగిందా? లేక ప్రమాదవశాత్తూ జరిగిందా? తేల్చాల్సిన అవసరం ఉంది.ఒకవేళ కుట్ర జరిగితే గొర్రెల ఫామ్ కి నిప్పంటించింది ఎవరు అనేది ప్రశ్నార్థకం? నిప్పు అంటించారా..! అంటిస్తే దాని వెనుక ఎవరు ఉన్నారు. ఒక భూమి కోసం మూగజీవాలను సజీవ దహనం చేస్తారా..?దొంగతనం జరిగిన మర్డర్ జరిగిన. టెక్నికల్ టీం క్లూస్ టీం విచారణ చేస్తారు టవర్ డంపు లొకేషన్ తీస్తారు ఇక్కడ ఎందుకు చేయలేదు. మూగజీవాలని అడగవు కావచ్చు అనుకున్నారు ఏమో పోలీసోళ్ళు పాపం ఊరికే పోదు ఏదో ఒక రోజు మూల్యం చెల్లించక తప్పదు. ఖిలావరంగల్ మూగ జీవాల మరణం హృదయ విదారక సంఘటన. బాధితుల పిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ (169/2025) నమోదు సంఘటనా జరిగి నెలలు గడుస్తున్న నిందితులను గుర్తించని పోలీసులు?గొర్రెల గోసా తగిలేదెవరికి? విచారణ ఆలస్యం వెనుక అసలు "రహస్యం" ఏమిటో?పెద్ద పెద్ద నాయకుల ఇంట్లో "కుక్క చనిపోతే" రాష్ట్రం మొత్తం వైరల్ చేసే మీడియా, సోషల్ మీడియా ఒక వైపు.. సామాన్యుడు తన గొర్రెల షెడ్డులోని 450 గొర్రెలు మంటల్లో కాళి బూడిద అయిన మూగ జీవాల విషాద ఘటన వార్త, కనీసం నగర శివారు దాటని పరిస్థితి మరో వైపు..మూగజీవాలను తగలబెట్టాల్సిన అవసరం ఏమొచ్చింది? తగులబెట్టిన కసాయిగాళ్ళు ఎవరు?అసలు కారణమేమిటో తెలియదు కాని మూగ జీవాలు మంటల్లో చిక్కుకుని కాలిపోయిన తీరు బాధాకరం.గతంలోనే యేడాది క్రితం ఇదే యజమాని తన షెడ్డు నుండి 9 గొర్రెలను దొంగిలించినారు అని పోలీసు స్టేషన్లో పిర్యాదు చేయగా, ఇప్పటికీ తన సమస్య అలాగే ఉంది అని, ఇప్పుడు జరిగిన ఘోరమైన సంఘటన వల్ల తన కుటుంబం రోడ్డున పడ్డ పరిస్థితి వచ్చిందని తన ఆవేదన వ్యక్తం చేశారు బాధితుడు. యేడాది కాలంగా నిందితులు దొరకని తీరు చూస్తే పోలీసుల విచారణ తీరు "అభ్యంతరకరం"?ఇప్పుడు మూగ జీవాల మరణం ఎవరి కోసం జరిగింది? మూగ జీవాల బాదా పట్టదా? అని ప్రశ్నిస్తున్న స్థానికులు?ఎవరి "మెప్పు" కోసం విచారణ ఆలస్యం చేస్తున్నారని అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రజలు.నలుగురు నాలుగు రకాలుగా అంటున్న, పోలీసులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం గమనార్హం. ఈ సంఘటన వెనుక "కొందరు" నేతల ప్రమేయం ఉన్నట్లు ఊహాగానాలు సైతం వినిపించడం కొసమెరుపు..!

## ఉపాధి హామీ చట్టానికి తూట్లు

- పేదల జీవితాలతో చెలగాటం

- డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

- విబి గ్రామ్ జి తో శ్రమ దోపిడీకి ఆద్యం

- ఆర్ జి పి అర్ ఎస్ ఇంచార్జ్ సుభాష్ ,పిసిసి మెంబర్, జోనల్ కోఆర్డినేటర్ జావేద్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 29:

ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచి పేద ల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చాలగటం ఆడుతోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. వైరా మండల పరిధిలో పెద్దగోపతి, స్నానాల లక్ష్మీపురం గ్రామాల్లో ఆర్ జి పి ఆర్ ఎస్ ఇంచార్జీ సుభాష్ యాకర్ర, పీసీసీ మెంబర్, జోనల్ కోఆర్డినేటర్ మహ్మద్ జావేద్, పిసిసి మెంబర్ వద్దే నారాయణ ల ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఉపాధి హామీ పథకం అనేది ఒక చట్టబద్ధమైన పథకముని ప్రజలు పని కావాలని ప్రభుత్వాన్ని కోరితే ప్రభుత్వం పని కల్పించాలి లేదా పరిహారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. కానీ ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రజల హక్కును ప్రభుత్వ దయాదాక్షణ దాక్షిణ్యంగా మార్చిందని అన్నారు.గతంలో పజ్రలు ప్రతి ఏటా 100 రోజుల వరకు పనిని డిమాండ్ చేయవచ్చు .ఇప్పు డు: పభ్రుత్వం మీ పంచాయతీని గుర్తించి, బడ్జెట్ కేటాయిస్తేనేపజ్రలకు పని లభిస్తుందని అన్నారు. గతంలో ఏ గ్రామీణ ప్రాంతంలోనైనా పజ్రలు పని కోరవచ్చు ఇప్పు డు, కేంద్రపభ్రుత్వం వీబీ గ్రాంజి కింద ఏ పంచాయతీని అయితే నోటిఫై చేస్తుందో, అక్కడ మాతమ్రమే పని దొరుకుతుంది అని అన్నారు. గతంలో ఏడాదిపొడవునా పని కల్పించేవారు. ఇప్పు డు వ్యవసాయ రద్దీసమయంలో 60 రోజు ల పాటు పనిని నిషేధించారనీ అన్నారు. దీనివల్ల పజ్రలు తక్కు వవేతనానికి, కనీస వేతనం కంటేతక్కు వ ధరకేవ్యవసాయ కూలీలుగా వెళ్లాల్సి న పరిస్థితి ఏర్పడుతుంది అని అన్నారు. గతంలో: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నిర్ణీత వేతన రేటు ఉండేది అనిఇప్పు డు ఖచ్చి తమైన వేతన రేటు లేదు అని కేంద్రం పంచాయతీకి ఎంత నిర్ణయిస్తేఅంత మాత్ర మే ఉంటుందని అన్నారు. గతంలో గ్రామ సభ మరియు పంచాయతీలే స్థానిక పను లను, ఆస్తులను నిర్ణయించేవి,ఇప్పు డు నిధులు, పనులు మరియు ఆస్తులను కేంద్ర పభ్రుత్వమే నిర్ణయిస్తుందని మీ పంచా యతీ ఎంపిక కాకపోతే, అక్కడ పనులు ఉండవు అని అన్నారు. గతంలో కేంద్రమే వేతనాలు చెల్లించేదని ఆలస్యమైతేపరి హారం కూడా ఇచ్చేదని అన్నారు. ఇప్పు డు: కేంద్రం 60% మాత్రమే ఇస్తుందనీ రాష్ట్రాలు 40% భరించాలనీ రాష్ట్రాల వద్ద నిధులు లేకపోతే వేతనాల్లో జాప్యం పెరిగి ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఫలితంగా వీబీ గ్రామ్జీ వల్ల నిరుద్యోగం పెరుగుతుందని, కనీస వేతనం లేకుండా ప్రజలు శ్రమ దోపిడీకి గురయ్యే అవకాశం ఉందని అన్నారు. పట్టణానికి వలసలు పెరిగి స్థానిక జీవనోపాధి దెబ్బతినే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పనులు నిర్ణయించే అధికారాన్ని గ్రామపంచాయతీలు కోల్పోతాయని అన్నారు.




## వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉంది

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమ వారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవ సాయ శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సభ్యసాచి గోష్, రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి కె.సురేంద్రమోహన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ, సహకార, సంబంధిత శాఖల అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వరంగల్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, కార్యచరణ ప్రకారం ప్రణాళికాబద్ధంగా రైతులకు పంపిణీ చేయాలని తెలిపారు. ఇందు కొరకు ప్రభుత్వం యూరియా యాప్ రూపొందించి రైతులకు అందుబాటులో ఉంచిందని, పైలట్ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలోని పెద్దపల్లి, నల్గొండ, జనగామ, ఆదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలను ఎంపిక చేసి మొదటగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయా జిల్లా లలో అమలవుతున్న యాప్ నిర్వహణపై జిల్లాల కలెక్టర్లు, అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని యాప్ పై రైతుల అభిప్రాయం తెలుసుకోవాలని సూచిం చారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీడ, త్రాగునీరు ఇతర మౌలిక సదుపా యాలు కల్పించాలని తెలిపారు. యూరి యా పంపిణీ పై ప్రత్యేక అధికారులను నియమించి యూరియా సరఫరాలో ఎలా ంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. రైతుల సౌకర్యార్థం రాష్ట్రస్థాయిలో టోల్ ఫ్రీ నంబర్ 1800 599 5770 ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా స్థాయిలో హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు చేయాలని, యూరియా పంపిణీ, రవాణాపై టాస్క్ ఫోర్స్ బృందాన్ని నియమించి, యూరియా తప్పు త్రోవ పట్టకుండా పర్యవేక్షించాలని తెలిపారు. యూరియా పంపిణీ సమ యంలో పట్టాదారు పాసుపుస్తకం లో నమోదైన భూ విస్తీర్ణం ప్రకారం అవసర మైన యూరియా సంబంధిత రైతుకు అం దించాలని, అవసరానికి మించి యూరి యా పంపిణీ చేయవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, యూరియా యాప్ ద్వారా ఆన్ లైన్ మాత్రమే కాకుం డా ఆఫ్ లైన్ లో పంపిణీ చేసేం దుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా పంపిణీ కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకు ండా మౌలిక సదుపాయాలు కల్పిం చాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ యూరియా పంపిణీ కేంద్రంలో బయట తప్పనిసరిగా కనీసం 3 కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా బుకింగ్ మొబైల్ యాప్ 10 రోజులలో అమలు చేయడం జరుగు తుందని, యాప్ కు సంబంధించిన క్యూఆ ర్ కోడ్ ను ప్రతి యూరియా పంపిణీ కేంద్రంలో ప్రదర్శించాలని తెలిపారు. పంపిణీ కేంద్రంలో యూరియా పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని, యూరియా కొరకు వచ్చిన రైతు తిరిగి వెళ్ళకుండా నిబంధనల ప్రకారం పంపిణీ చేయాలని తెలిపారు. ప్రతి రోజు రైతులకు పంపిణీ చేసిన వివరాలతో పాటు మిగిలి ఉన్న నిల్వలను పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. యూరియా పంపిణీ కేంద్రాలలో ప్రతిరోజు ఉదయం 6 గంటలకు పంపిణీ ప్రక్రియ ప్రారంభిం చాలని, యూరియా పంపిణీ పై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవ సాయ అధికారి అనురాధ, మండల వ్యవ సాయ అధికారులు, సంబంధిత అధికా రులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు మరియు శంకుస్థాపనలు చేసిన షబ్బీర్ అలీ

- కామారెడ్డి అభివృద్ధి నా లక్ష్యం...
- 20 లక్షల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు..

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

కామారెడ్డి పట్టణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పట్టణంలోని పలు వార్డుల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.
ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ స్పష్టం చేశారు. విద్యానగర్ పరిధిలోని వార్డ్ నెంబర్ 33, 34లలో జన్మభూమి రోడ్డుకు రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణంతో స్థానిక ప్రజలకు రాకపోకల సమస్యలు తొలగి, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు.అదేవిధంగా 46వ వార్డు చోటా కసాబ్ గల్లీలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కూడా మహమ్మద్ అలీ షబ్బీర్ శంకుస్థాపన చేశారు.ఈ ప్రాంతం ఎన్నాళ్ళుగానో మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు పడుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దశల వారీగా అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో ఎక్కడా వెనక్కు తగ్గేది లేదు. పట్టణం అయినా, గ్రామం అయినా సమానంగా అభివృద్ధి జరగాలన్నదే మా లక్ష్యం. ప్రజల అవసరాలే ప్రభుత్వానికి మార్గదర్శకం" అని అన్నారు. గత ప్రభుత్వాలు పట్టించుకోని ప్రాంతాలను గుర్తించి నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నామని వెల్లడించారు.
కామారెడ్డి పట్టణాన్ని సుందరంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.







# విశ్వ బ్రాహ్మణుల పక్షాన శాసనసభలో - ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్వరం

- విశ్వకర్మ సంఘం హర్షం ఎమ్మెల్యే చొరవకు ప్రశంసలు

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 29 :**

శాసనసభ వేదికగా విశ్వ బ్రాహ్మణ సమాజ సమస్యలను ప్రస్తావిస్తూ గళమెత్తిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌కు జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం హర్షం వ్యక్తం చేసింది.అసెంబ్లీ సమావేశాల్లో విశ్వ బ్రాహ్మణుల జీవనోపాధి, సంక్షేమం, సంప్రదాయ వృత్తుల పరిరక్షణ వంటి కీలక అంశాలపై ఎమ్మెల్యే మాట్లాడటం అభినందనీయమని సంఘం నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు బిమోజు సురేంద్ర చారి, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఏదూలపురం వెంకటేష్ మాట్లాడుతూ సమాజ సమస్యలను శాసనసభ దృష్టికి తీసుకెళ్లడంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చూపుతున్న చొరవ ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో కూడా విశ్వ బ్రాహ్మణ సమాజ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందేలా కృషి చేయాలని కోరారు. విశ్వ బ్రాహ్మణుల ఆత్మగౌరవం, అభ్యున్నతికి అసెంబ్లీలో స్వరం వినిపించిన ఎమ్మెల్యేకు సమాజం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# నిర్మలారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వికలాంగులకు చీరలు దుప్పట్లు పంపిణీ

- మానవత్వం చాటిన మహా నాయకురాలు నిర్మలారెడ్డి...
- 20 సంవత్సరాల నుండి ట్రస్ట్ ద్వారా అనేక మందికి సహాయం అందించాను..

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బోడుప్పల్ లోని శ్రీ లక్ష్మీ ప్రసన్న చారిటబుల్ ట్రస్ట్ వారు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ దివ్యాంగుల అభినందన ఆత్మీయ సభలో ట్రస్ట్ సభ్యులు మరియు ఇతర ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు.నిర్మలారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి చింతల నిర్మల రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్మల తన ట్రస్ట్ నిర్మల రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరుపున 100 మంది వికలాంగులకు చీరలు మరియు వేసవి కాలాన్ని దృష్టి లో దుప్పట్లు అందజేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు ప్రపంచ వికలాంగుల దినోత్సవ కార్యక్రమం లో నన్ను కూడా భాగస్వామ్యం చేసినందుకు ముందుగా శ్రీ లక్ష్మీ ప్రసన్న చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యం వారికి అభినందనలు తెలియజేస్తున్నాను..వైకల్యంతో ఎన్నో అవరోధాలను, కష్టాలను ఎదర్కొంటూ జీవితాన్ని జయిస్తూ మనందరికీ స్పూర్తినిస్తున్న దివ్యాంగులకు మనం కూడాచేయూతనిద్దాం.అలాగే వారిని గౌరవించి అభినందిద్దాము అని అన్నారు.పూర్యం పెద్దలు ఒక మాట చెప్పారు. మనిషిని చూడు మనిషిలోని అవిటితనాన్ని కాదు అని కళకు ఏదీ అడ్డుకాదు ఆత్మ స్థిర్యమే అన్నిటికీ మార్గం మరియు సమాధానం అని అన్నారు.అనంతరం ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు..అనంతరం దదుసెల్వ తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..ఇలాంటి సేవ కార్యక్రమంలో నిర్మల రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ముందుంటుందని అన్నారు అలాగే ఇలాంటి మంచి కార్యక్రమాలు కి కృషి చేస్తున్న లక్ష్మీప్రసన్న చారిటబుల్ ట్రస్ట్ కి ధన్యవాదాలు తెలిపారు.



# మల్లికార్జున స్వామి కళ్యాణమండపానికి విరాళం

- పద్మశాలి సంఘం ప్రతినిధులు లక్ష రూపాయలు అందచేశారు

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి మల్లికార్జున స్వామి కళ్యాణ మండపం నిర్మాణానికి కొత్త దేవునిపల్లి పద్మశాలి సంఘం ప్రతినిధులు లక్ష రూపాయల విరాళమందించారు. ఈ మేరకు సోమవారం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు విరాళాన్ని అందించారు. %ఎణజ% ఆధ్వర్యంలో పేద, బడుగు, బలహీన వర్గాల శుభకార్యాల నిమిత్తం నిర్మిస్తున్న నూతన కళ్యాణ మండప భవన నిర్మాణానికి దాతలు విరాళాలు అందిస్తున్నట్లు %ఎణజ% ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు క్యాతం రామ్ చందర్, ప్రధాన కార్యదర్శి శ్రీగాధ అశోక్ మాట్లాడుతూ.. కళ్యాణ మండప నిర్మాణంలో తాము సైతం భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. గ్రామాభివృద్ధి కమిటీ చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో పాలుపంచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో %ఎణజ% అధ్యక్షుడు గూడెల్లి గంగారాం,ప్రధాన కార్యదర్శి ద్యావరి నవీన్,ఉపాధ్యక్షులు డా.వంగ రాహుల్, నిట్టు లింగారావ్, నీలం రాజలింగం,మోతుక్కూరి నరేష్, మాజీ సర్పంచ్ నిట్టు వెంకట్రావ్, మాజీ కౌన్సిలర్ పోలీస్ కృష్ణాజిరావు, గ్రామ పెద్దలు నీలం పెద్ద రాజులు, ఉరుదొండ రవి, కాసర్ల స్వామి,నీలం సుధాకర్, మార్కంటి స్వామి, గూడెల్లి రమణ, పద్మశాలి సంఘం ప్రతినిధులు,మరియు సభ్యులు పాల్గొన్నారు.



# వేసంగి వరి సాగుకు కెనాల్ నీటి విడుదల

- రైతుల సమస్యపై సర్పంచ్ చొరవ
- ఎమ్మెల్యే సహకారంతో నీటి సమస్యకు పరిష్కారం
- ఆకేనపల్లిలో రైతులకు ఊరట
- రైతుల పక్షాన నిలిచిన సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 29 :**

ఆకేనపల్లి గ్రామంలో వేసంగి వరి సాగు ప్రారంభానికి రైతులు ఉత్సాహంగా పొలాలు దున్నడం మొదలు పెట్టారు. అయితే గ్రామ పరిధిలోని కొన్ని పొలాలకు సరిపడా నీరు అందకపోవడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు.ఈ క్రమంలో రెండు రోజుల క్రితం ఆకేనపల్లి గ్రామ రైతులు, ముదిరాజులు చెరువులో చాపలకు కూడా నీరు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్ దృష్టికి తీసుకువచ్చారు. రైతుల సమస్యను సీరియస్‌గా తీసుకున్న సర్పంచ్ వెంటనే ఎమ్మెల్యే దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఎమ్మెల్యే చొరవతో ప్రాజెక్ట్ కెనాల్ నుంచి నీటిని విడుదల చేయించడంతో ఆకేనపల్లి గ్రామ రైతులకు ఊరట లభించింది. పొలాలకు నీరు చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.అదే సమయంలో బరిగేలా రవి ఆకుల భూమయ్య పొలాల మధ్య ఉన్న కెనాల్‌కు గండి పడిన విషయం సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్ గమనిం చారు. వెంటనే సంబంధిత కెనాల్ అధికారులను పిలిపించి పరిస్థితిని పరిశీలింపజేశారు.



సమస్యను గుర్తించిన అధికారులు రేపటి లోగా గండి పడిన కాలువను పూర్తిగా సరిచేస్తామని హామీ ఇచ్చారు.రైతుల సమస్యలను వెంటనే గుర్తించి, నీటి విడుదలతో పాటు కెనాల్ మరమ్మతులకు చర్యలు తీసుకున్న సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్‌కు ఆకేనపల్లి గ్రామ రైతులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# చంద్రగిరి గ్రామంలో ఉపాధిహామీ పనులు ప్రారంభం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని చంద్రగిరి గ్రామం లో ఉపాధిహామీ పనులు ప్రారంభం సందర్భంగ గ్రామ సర్పంచ్ ముత్త సంజన మహేష్ చేతుల మీదగా పనులు చేసే ప్రజలు ఏ ఇబ్బంది కలుగకూడదు అనీ వారు కొబ్బరియలు కొట్టి మరి ఉపాధి పనులు ప్రారంభం చేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి గ్రామ పీల్డ్ అసిస్టెంట్ నాయకులు ముత్త మహేష్ ఉపాధి హామీ కూలీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# సింగరేణి గురించి మాట్లాడే అర్హత హరీశ్ రావుకు లేదు - బి. జనక్ ప్రసాద్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

హైదరాబాద్ గాంధీ భవన్ వేదికగా సోమవారం నిర్వహించిన సమావేశంలో ఐ.ఎన్.టి.యు.సి జనరల్ సెక్రటరీ బి.జనక్ ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ పై మాట్లాడే నైతిక అర్హత హరీశ్ రావుకు లేదని విమర్శించారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలోనే సింగరేణి సంస్థను ప్రైవేటీకరించే కుట్రకు మద్దతుగా పార్లమెంట్ లో గులాబీ పార్టీ ఎంపీలు బిల్లుకు ఆమోదం తెలిపిన విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసని అన్నారు. హరీష్ రావు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో సింగరేణి నిధులను ఇష్టారాజ్యంగా వినియోగించి, సంస్థ పై సుమారు ముప్పై వేల కోట్ల బకాయిలు పెట్టారని, సింగరేణి సొమ్మును సిద్దిపేటకు తరలించి నిధులతో అక్కడ స్టేడియం నిర్మించిన విషయాన్ని కార్మికులు కార్మిక ప్రాంత ప్రజలకు గుర్తుందని అన్నారు. టిఆర్ఎస్ పాలనలో వైద్య కళాశాలకు 500 కోట్లు కేటాయించిన కార్మికుల పిల్లలకు కనీస స్థాయిలో మెడికల్ సీట్లు కేటాయించలేకపోవడం మాజీ ఆరోగ్య శాఖ మంత్రిగా మీ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత కార్మికులకు రూ.1 కోటి ప్రమాద బీమా కల్పించినది వాస్తవం కాదా అని ప్రశ్నించారు? ఎన్నడూ లేనివిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5,000 పెంపు చేయడం, ఈ ఏడాది బోనస్ 5,500కు పెంచినది నిజం కాదా అని ప్రశ్నించారు? అలాగే సింగరేణి నియామకాల్లో 35%-%40 సంవత్సరాల వయో పరిమితి పెంపు చేయడం, కాంట్రాక్ట్ కార్మికులకు ప్రత్యేక బోనస్, బీసీ లైజనింగ్ అధికారిని నియమించడం వంటి కీలక నిర్ణయాలు కార్మికుల సంక్షేమానికి దోహదం చేశాయి అని అన్నారు. గడిచిన పది ఏళ్లలో సింగరేణి సంస్థను ఎలా వంచించారో అప్పటి టిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం అయినా కవితను ఇప్పుడు అడిగితే చెప్తుందని అన్నారు. ఇప్పుడు అకస్మాత్తుగా సింగరేణి పై కసాయి ప్రేమ చూపిస్తే కార్మికులు, ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సింగరేణిని బలపరచడమే




లక్ష్యంగా ముందుకు సాగుతోందని, రాజస్థాన్ ప్రభుత్వంతో సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఒప్పందాలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వంటి నిర్ణయాలు సింగరేణి భవిష్యత్తుకు భరోసా అని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి రైతులను, కార్మికులను ఇబ్బంది పెట్టినప్పటికీ, వాటిని ఎదుర్కొంటూ కార్మికులు, రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సంబంధిత మంత్రుల నాయకత్వంలో సింగరేణి సంస్థను బలపరచి, కార్మికుల హక్కులను కాపాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ప్రచారాలు మానుకుని, గులాబీ పాలనలో చేసిన తప్పులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని జనక్ ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహా రెడ్డి ధర్మపురి, కాంపల్లి సమ్మయ్య, త్యాగరాజన్, జెట్టి శంకర్ రావు, వికాస్ కుమార్ యాదవ్, ఏనుగు రవీందర్ రెడ్డి, రాపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నేడు వైకుంఠ ద్వారదర్శనం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వారదర్శనం కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఉదయం నుండి పోటెత్తే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్ పట్టణ ఎస్సై రాజశేఖర్ కు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా మందమర్రి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. ఇరువై నుంచి ఇరువై ఐదు వేల మంది వరకు భక్తులు వస్తారని అన్నారు. కోల్ బెల్ట్ రహదారికి ఆలయం సమీపంలో ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ద్విచక్ర వాహనాలు, కారు పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో పార్కింగ్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆలయ అర్చకులు అనంతచార్యులు, నరసింహ చార్యులతో కలిసి పూజ కార్యక్రమాల వివరాలు, సదుపాయాలు ఎసిపి అడిగి తెలుసుకున్నారు. ఎస్సై రాజశేఖర్, అనిల్, సది, తిరుపతి ఉన్నారు.



## శిక్షణ తరగతులు ప్రారంభించిన శ్రీవాణి రాధాకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి ఏరియా సి.ఈ.ఆర్ క్లబ్ వేదికగా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ తరగతులు ప్రారంభించారు ఎన్.శ్రీవాణి రాధాకృష్ణ. ఈ సందర్భంగా ఎన్.శ్రీవాణి రాధాకృష్ణ మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో మహిళలకు టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ కోర్స్ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. 2023%-%24, 2024-25 ఆర్థిక సంవత్సరంలో వృత్తి శిక్షణ వివిధ రంగాల్లో, కోర్సులలో శిక్షణ పొందిన 607 మంది మహిళలకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్ మరియు కంప్యూటర్ (డి.సి.ఏ) కోర్సులు పూర్తి చేసుకున్న సబ్యులకు సర్టిఫికెట్ల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. శిక్షణ తర్వాత స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించాలని సూచించారు. సింగరేణి యాజమాన్యం సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటుందని ఇంకా అనేక కార్యక్రమాలను కూడా నూతనంగా చేపడుతుందని అన్నారు. మహిళలు, యువతులు, యువకులు ఇట్టి అవకాశాలను వినియోగించుకొని స్వయం ఉపాధి అవకాశాలు పొందాలని ఇతరులకు ఉపాధి అవకాశాలు అందించాలని సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డీ.జీ.ఎం పర్సనల్ సి.హెచ్. అశోక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, సింగరేణి సేవా సమితి కో ఆర్డినేటర్ నెల్సన్, వృత్తి శిక్షణ కోర్సుల శిక్షకులు పాల్గొన్నారు.



## మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ పబ్లిక్ స్కూల్ ఐపీఎస్ అకాడమీ అస్మిత ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ వెస్ట్ జోన్లో

- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇద్దరు కిక్ బాక్సర్లు మ్యూజికల్ ఫామ్ హార్డ్ స్టైల్ వెపన్ జూనియర్ విభాగంలో బంగారు కాంస్య పతకాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కు చెందిన పిల్లలు ఈనెల 25 నుండి 28 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్లో,ఇండోర్ పబ్లిక్ స్కూల్ ఐపీఎస్ అకాడమీ నందు సిరిసిల్ల కు చెందిన జరిగిన అస్మిత ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ వెస్ట్ జోన్లో రాజన్న సిరిసిల్ల జిల్లానుండి స్పోర్ట్స్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ మాస్టర్ వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇద్దరు కిక్ బాక్సర్లు మ్యూజికల్ ఫామ్ హార్డ్ స్టైల్ వెపన్ జూనియర్ విభాగంలోగంగణవేణి ప్రవలిక పాల్గొని ప్రథమ బంగారు పథకం తో పాటు 8000 రూపాయల చెక్ సబ్ జూనియర్ విభాగంలో గజ్జెల శ్వేదిక తృతీయ కాంస్య పథకంతో పాటు 4000రూపాయల చెక్ తీసుకోవడం జరిగింది.వీరిద్దరూ మార్చ్ నెలలో తమిళనాడులో జరిగే అస్మిత జాతీయస్థాయి ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొననున్నారు.పథకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించిన కిక్ బాక్సర్లను మరియు వీరికి శిక్షణ ఇచ్చిన వోడ్నాల శ్రీనివాస్, యెనగందుల శ్రీనివాస్ లను వాకో కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ ఇండియా అధ్యక్షులు సంతోష్ కుమార్ అగర్వాల్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు మహిపాల్ లు శు భాకాంక్షలు తెలిపి అభినందించడం జరిగింది.




# మల్లారం గ్రామపంచాయతీ ఆవరణలో స్టడీ సర్కిల్ ఏర్పాటు

- గ్రామ సర్పంచ్ సంగెం అర్పిత వీరారెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని మల్లారం గ్రామంలో నూత నంగా ఎన్నిక కాబడిన గ్రామ మల్లారం గ్రామ సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి గ్రామంలో ప్రస్తుతం ఒకటి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులను వారి నైపుణ్యాలను మెరుగుదల చేయ డానికి వారి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్ద డానికి గ్రామ పంచాయితీ ఆఫీస్ ని సాయ ంత్రం పూట స్టడీ సర్కిల్ గా మారుస్తున్నట్లు తెలిపారు సోమవారం రోజున గ్రామంలో ఉన్న యువకులతో సామాజిక సంఘాలతో మరియు గ్రామానికి చెందిన ఉద్యోగులు మరియు ఉన్నత విద్యావంతులతో సమా వేశం అయ్యారు ఈ సందర్భంగా ఈ సమావేశంలో సమావేశానికి హాజరైన అందరి సభ్యుల ఆలోచనలు విన్న తర్వాత గ్రామంలో విద్యను అత్యున్నతమైన స్థాయిలో తీర్చిదిద్దడానికి గ్రామంలో ఉన్న తల్లిదండ్రులు ప్రజలు అందరూ చేయూత అందించాలని కోరారు గ్రామంలో ఉన్న విద్యార్థులు అందరినీ సాయంత్రం పూట ఐదు నుంచి ఆరు గంటల వరకు ఇద్దరు టీచర్లను ఏర్పాటు చేసి విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడానికి మరి యు వారు పాఠశాలలో పాఠ్యాంశాలలో వచ్చే సందేహాలను నిరువృత్తి చేయడానికి ఈ స్టడీ సర్కిల్ ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు గ్రామ కార్యదర్శి సర్పంచ్ పాలకవర్గం గ్రామస్తులు తది



తరులు పాల్గొన్నారు.

## రాజన్న ను దర్శించుకున్న ఆస్ట్రేలియాలో లిబరల్ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న యారాల హరిత

- రాజన్న భీమన్న ను కుటుంబం తో పాటు దర్శనం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ రాజన్న భీమన్న ఆలయంకు సౌత్ ఆస్ట్రేలియాలో లిబరల్ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న హనుమకొండ జిల్లా పరకాల మండలం రామకృష్ణాపూర్ కు చెందిన యారాల ఆదిరెడ్డి సతీమణి యారాల హరిత కుటుంబ సమేతంగా రాజన్న ను దర్శించుకున్నారు.అలయ అర్చకులు హరిత కు ప్రత్యక పూజలు చేయించిన అనంతరం ఆశీర్వదించారు ఈ సందర్భంగా రాబోవు మార్చి లో ఆస్ట్రేలియా పార్లమెంట్ ను ఎన్నిక కావాలని మా ఇలవేల్పు రాజన్న ను వేడుకొనట్టు తెలిపారు.




## ముక్కోటి ఏకాదశికి ముస్తాబైన సంకష్టహర గణపతి దేవాలయం

- ముక్కోటి(వైకుంఠ)ఏకాదశి ఉత్తర ద్వారా దర్శన మహొత్సవము.

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి వార్త....**




కామారెడ్డి పట్టణ కేంద్రం పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ లోబ్ర.శ్రీ గంగ వరం విజ యాంజనేయ శర్మ గురు దంపతుల ఆశీస్సులతో. ....ధార్మిక, ఆధ్యాత్మిక భక్తమహాశ యులందరికి ముందుగా ముక్కోటి ఏకాదశి శుభాకాం క్షలు తెలియజేస్తూ....తెలంగాణ కాణి పాక వరసిద్ధి వినాయకుడిగా భక్తులం దరిచేత కొలువబడుతున్న మన కామా రెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీలో కొలువైన శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రములో ముక్కోటి ఏకాదశి పర్వకాలమును పురస్కరించు కొని రేపు అనగా తేది:30-12-2025 మంగళవారము రోజున సమస్త భక్తులకు ఉచిత వైకుంఠ ద్వార దర్శన భాగ్యము కల్పించడమైనది.కావున భక్తాగ్రేసరులు ఇట్టి సువర్ణావకాశమును వినియోగించుకొని మీ సకుటుంబ సపరివార సమేతముగా ఉత్తర (వైకుంఠ)ద్వారము గుండా దేవాలయ ప్రవేశము చేసి దేవాలయములో కొలువైన దేవతామూర్తులను మరియు ముక్కోటి ఏకాదశి పర్వ కాలములో శ్రీ సీతారామచంద్ర స్వామి ఉత్సవమూర్తులను దర్శించి అనుగ్రహాశీస్సులు పొందగలరని పురోహితులు తెలిపారు.యజ్ఞం సంపత్కుమార శర్మ 8885299917 (ప్రధానార్చకులు)

**ఆలయ కమిటి :**

సుతారి అంజయ్య (అధ్యక్షులు)బొంబోతుల రవీందర్ గౌడ్ (కార్యదర్శి)బెల్దె విశ్వనాథం (కోశాధికారి)మరియు కార్యవర్గ సభ్యులు...శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రము,పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ,కామారెడ్డి (జిల్లా %౭% మం),తెలంగాణ.

## ఉప సర్పంచ్ బండారి లక్ష్మణ్ నుసన్మానించిన బిల్డర్స్

- రేకుర్తి రియల్ ఎస్టేట్ సభ్యులు సన్మానం

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కరీంనగర్ రామడుగు మండలం వన్నారం గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నికైన బండారి లక్ష్మన్ నేత బిజెపి సభ్యుల ప్రజల ఆధార అభిమానాలు, వన్నారం గ్రామ ప్రజల ఆశీస్సులతో ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ బండారి లక్ష్మణ్ నేత, రేకుర్తి రియల్ ఎస్టేట్ సభ్యుల ఆధ్వర్యంలో శాలువా బొకేతో ,చిరు సన్మానం కార్యక్రమంలో పాల్గొన్న లింగంపల్లి రాజేశం, చెట్టిపెల్లి రాజశేఖర్, కాసిడి రాజశేఖర్ రెడ్డి, జిట్టబోయిన రాజన్న, దుర్గం రాజశేఖర్, గోల్లే ఆంజనేయులు, మనోహర్, మల్లేశం, బలరాం, రాజేందర్ గార్లు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్నీ పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఇటీవల మరణించిన “కొప్పుల పోచమ్మ” కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఉడుతల రాము,బోనాల శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నిషేధించబడిన చైనా మాంజా ను అమ్మ కూడదు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా రానున్న నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగ సందర్భంగా చాలామంది యువకులు గాలిపటాలు ఎగరవేస్తూ ఉంటారు. అటువంటి గాలిపటాల దారాల మూలంగా చాలా మంది ప్రమాదాలకు గురి అవుతా ఉన్నారు. అందులో కిరణా షాపు యజమానులు ఈ యొక్క నిషేధించబడినటువంటి చైనా మాంజా ను అమ్ముచున్నారు కావున కామారెడ్డి సబ్ డివిజన్ పరిధిలోని కిరాణా షాపు యజమానులకు స్థానిక ఏఎస్పీ కార్యాలయం నందు ఏఎస్పీ కామారెడ్డి ఒక సమావేశము ఏర్పాటు చేసి అందులో ఎవ్వరు కూడా నిషేధించబడిన చైనా మాంజాను అమ్మ కూడదని మరియు కలిగి ఉండకూడదని తెలియపరిచినారు.



## ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టు అప్రజాస్వామికం - సిఐటియు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్, రూరల్ పరిధిలోని ఆశా వర్కర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని జిల్లా సిఐటియు కమిటీ తీవ్రంగా ఖండించింది. బుధవారం తెల్లవారుజామున 4 గంటల నుంచే ఆశా వర్కర్లను అదుపులోకి తీసుకుని, ఉదయం 11 గంటల వరకు పోలీస్ స్టేషన్లో ఉంచడంపై సిఐటియు నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యుడు గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆశా వర్కర్ల డిమాండ్లు నెరవేర్చాలి తప్ప, ఇలా మహిళా కార్మికులను గంటల తరబడి స్టేషన్లలో కూర్చోబెట్టి అవమానించడం సరైంది కాదని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం, కనీస భద్రత, బీమా సౌకర్యం మరియు మట్టి ఖర్చులు వంటి డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు బాసలత, పాక ఉమా, గుమ్మడి జయశీల, దమ్మలత, రేణుక, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు – అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు కొవ్వూరు మండలం తోగుమ్మి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సోమవారం శంకు స్థాపన చేశారు. 70 లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్ర మాలు ప్రారంభిం చారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో అంచనా విలువ రూ. 30 లక్షలతో తో మంజూరైన డబ్ల్యూబిఎం రోడ్డు మరియు రూ. 20 లక్షలతో మంజూరైన సీసీ రోడ్ కు శంకుస్థాపన చేశారు. మరియు పిఎంఏవై నిధులనుండి 20 లక్షల సీసీ డ్రైనేజీలు నిర్మాణానికి శంకుస్థాపనచేశారు తోగొమ్మి సచివాలయాన్ని సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయా లేదా అని సచివాలయసిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామ అభివృద్ధికి సంక్షేమ ఫలాలు ప్రతి పేద ప్రజలకు అందేలా చూస్తానని అన్నారుఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని ఉప్పులూరి నారాయణ టిడిపి జిల్లా కార్య దర్శి కళాధర్ చక్రవర్తి కొవ్వూరు మండలంటిడిపి అధ్యక్షులు బేతిన నారాయణ



, తోరం నాగేష్ మద్ది పాటి సత్యనారాయణ ఉప సర్పంచ్ ఉప్పులూరు సూరిబాబు ఉప్పులూరి శేఖర్ , ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ వేమగిరి వెంకట్రావు ఆబోతు రాజేష్ ప్రత్తిపాటి వెంకట సుబ్బారావు మద్దినాల సత్యనారాయణ బి బాబురావు ఎం నంద కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య అధ్యక్షునిగా అప్పన రాజా

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండల ఆర్య వైశ్య అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్ట్ అప్పన రాజా ను ఏకగ్రీవంగా ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు సింహాద్రి జనార్ధన్ రావు, తాళ్లపూడి మండల ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షులు గోకవరపు బాబులు సంయుక్తన్గా ప్రకటించారు.ఇటీవల కాలంలో పదవీకాలం పూర్తి అయిన నేపథ్యం లోను ఆర్యవైశ్య సంఘాల నూతన కమిటీలు కు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు బాబులు ఇంట్లో జరిగిన సమావేశం లో కమిటీని ప్రకటించారు. ఇటీవల తాళ్లపూడి గ్రామ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా యాండపల్లి శేఖర్ కార్యవర్గం నియమించగా, తాజాగా తాళ్లపూడి మండల ఆర్య వైశ్య సంఘ నియామకం పై జనార్ధన్ రావు దృష్టి పెట్టారు. ప్రతి గ్రామం లో సమర్ధత, ఇష్టత ఉన్న వారిని కమిటీ లో చేర్చి నూతన కమిటీ ఎన్నిక చేసినట్లు జనార్ధన్ తెలిపారు. తాళ్లపూడి మండల ఆర్య వైశ్య గౌరవ అధ్యక్షులు సింహాద్రి జనార్ధన్ రావు సూచనలతో,అధ్యక్షులు గా అప్పన రాజా, ఉపాధ్యక్షులు గా కొండూరి ప్రసాద్, మండా శ్రీనివాస రావు, కొత్త చినబాబు కార్యదర్శి గా గోకవరపు మాణిక్యంసహా కార్య దర్శులు గా కొత్త నాని,కోశాధికారి గా కొల్లేపర అయ్యప్ప మరికొంత మంది కార్యవర్గ సభ్యులు గా ఎన్నిక అయ్యారు. త్వరలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. జనార్ధన్ రావు ఏర్పాటు చేసిన నూతన కమిటీ లో తమకు ప్రాతి నిధ్యం కల్పించటం పట్ల ధన్యవాదాలు తెలిపారు. సమావేశం లో రైస్మిల్లర్లు జిల్లా సంఘ సహ కార్యదర్శి కొండూరి సుధాకర్, గోకవరపు



సూరిబాబు, కొండూరు ప్రసాద్, అప్పన చంద్ర గుప్తా, గోకవరపు మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల స మస్యల పరిష్కారం లో పూర్తి స్పష్టత ఉండాలి

- కొవ్వూరు ఆర్డీఓ కార్యాల యు కె ఆర్ సి తాహిసిల్దార్, పి. అచ్యుత కుమారి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మీకోసం లో అర్జీదారుల సమ స్యల పరిష్కారంలో నూటికి నూరు శాతం నాణ్యతతో పా టు పూర్తి స్పష్టత ఉండాలని కొవ్వూరు ఆర్డీఓ కార్యాలయ కె ఆర్ సి తాహిసిల్దార్, పి. అచ్యుత కుమారి అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కా ర్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను కె ఆర్ సి. తాహిసిల్దార్ అచ్యుత కుమారి స్వీకరించారు. ఈ సందర్భంగా అచ్యుత కుమారి మాట్లాడుతూ 13 మీ కోసం పిజి ఆర్ఎస్ ద్వారా అర్జీ లు, ఆర్డీవో రాణి సుష్మిత వా రి ఆదేశాలపై తీసుకున్నట్లు తె లిపారు. ప్రజలకు అత్యంత చేరువగా సుపరిపాలనను అందించాలని వివిధ స్థాయి లలో ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదికలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామానికి చెందిన బుద్దాల వెంకటేశ్వర రావు, తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో 5 సెంట్ల భూమి లో వ్యవసాయం చెయ్యనివ్వకుండా కొంత మంది దౌర్జన్యం చేస్తున్నారని దరఖాస్తు సమర్పించుకు న్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# పొదిలి ఉలిక్కి ఎస్పై దౌర్జన్యానికి వ్యతిరేకంగా ఆర్యవైశ్యుల ఉగ్ర నిరసన సంపూర్ణ బంద్‌తో సత్తా చాటిన సంఘాలు

**మార్కాపురం డిసెంబర్ 29 నీలగిరి వార్త ప్రతినిధి.**

పొదిలి పట్టణం అట్టుడికిపోయింది. పొదిలి ఎస్పై దౌర్జన్యకాండకు నిరసనగా ఆర్యవైశ్యులు పిలుపునిచ్చిన బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది ఉదయం నుంచే వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా మూతపడి, పట్టణమంతా నిరసన సెగతో మండింది. రహదారులపైకి దిగిన ఆర్యవైశ్యులు కదం తొక్కుతూ పోలీస్ దౌర్జన్యానికి వ్యతిరేకంగా గళమెత్తారు.అబద్ధపు కేసులు, అధికార దుర్వినియోగాన్ని ఇక సహించేది లేదని హెచ్చరిస్తూ నినాదాలతో పొదిలి మార్మోగింది. నిరసన తీవ్రత అధికార యంత్రాంగాన్ని, అధికార పార్టీని తాకే స్థాయికి చేరింది. బాధితులకు తక్షణ న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని రాష్ట్ర స్థాయికి విస్తరిస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల నాయకులు, ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఘటనపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



# ఇంటి స్థలాలకు దరఖాస్తు చేసుకోండి - ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి

**మంత్రాలయం, డిసెంబర్ 29 (నీలగిరి వార్త)**

మంత్రాలయం నియోజకవర్గంలో ఇంటి స్థలం లేని వాళ్లు తమ ఆధార్ కార్డు తీసుకుని మీ సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి వివరాలు నమోదు చేసుకో వాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగి రెడ్డి తెలిపారు. సచివాలయం లో వివరాలు నమోదు అనంతరం రశీదు లేదా నమోదు సీరియల్ ను నెంబర్ ను తీసుకోవాలని సూచించారు.అలాగే సోలార్ ప్యానల్ ను సద్వినియోగం చేసుకోండి విద్యుత్ శాఖ ద్వారా లభించే సోలార్ ప్యానల్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి వివరించారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1 %ఖజ% ప్యానల్ కు 60 వేల రూపాయలు ఖర్చు అవుతుంది ఇందులో 30 వేలు రూపాయలు సబ్సిడీ పోగా 30 వేల రూపాయలు చెల్లించాలి అదే విధంగా 2 కి రూ 1.20 లక్షలు కాగా 60 వేలు రూపాయలు సబ్సిడీ, 3 రూ రూ. 1.80 లక్షలూ ఖర్చు కాగా 78 వేలు చెల్లించి పొందాలని అవసరమైన వారికి అన్ని రకాల బ్యాంక్ ల్లో రుణ సౌకర్యం కల్పిస్తుందని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పేర్కొన్నారు.

# ప్రశ్నించినందుకే కేసులా? అక్రమాలపై ప్రజా సంకల్ప వేదిక గళం

**మార్కాపురండిసెంబర్ 29**

**నిలగిరి వార్త ప్రతినిధి.**




అక్రమ కేసులు, అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య విలువలను కాపాడాలనే లక్ష్యంతో ప్రజా సంకల్ప వేదిక ఆధ్వర్యంలో వినూత్న ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నారు. మదిరే రంగ సాయి రెడ్డి నాయకత్వంలో గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 'ప్రజా పరామర్శ' కార్యక్రమంను త్వరలో ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమం సంప్రదాయ రాజకీయ సభల మాదిరిగా సభ పై పరిమితం కాకుండా, అక్రమ కేసులతో వేధింపులకు గురైన బాధితుల ఇంటి ముందుకే వెళ్లి వారి ఆవేదనను వినడం, సమస్యలను సమాజం దృష్టికి తీసుకెళ్లడం, చట్టబద్ధంగా న్యాయం పొందే మార్గం చూపడం లక్ష్యంగా సాగనుంది.ప్రశ్నించినందుకే కేసులు పెట్టడం, హక్కులు అడిగినందుకు వేధింపులు పెరగడం ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకర సంకేతమని ప్రజా సంకల్ప వేదిక పేర్కొంది. అక్రమ కేసుల వల్ల భయంతో మౌనంగా ఉన్న పౌరులకు ఈ కార్యక్రమం ధైర్యం నింపే ఆశాకిరణంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నేరం కాదు అనే మౌలిక సత్యాన్ని బలంగా గుర్తుచేస్తూ, ఇది ఒక కార్యక్రమం కాకుండా ప్రజా ఉద్యమంగా కొనసాగుతుందని వెల్లడించారు. ఈ న్యాయ పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు, యువత, న్యాయవాదులు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

# ఏపీటీఎఫ్ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 2026 దైనందిని, క్యాలెండర్ ను కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావుచే కొవ్వూరు క్యాంప్ కార్యాలయంనందు సోమవారం ఆవిష్కరింపజేసినట్లు జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు తెలిపారు. ఆవిష్కరణ లో ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు జానీ, రాష్ట్ర కౌన్సిలర్ సలీం, జిల్లా బాధ్యులు అనితా జ్యోతి, గంగరాజు, రాజ శేఖర్, కొవ్వూరు,తాళ్లపూడి, గోపాలపురం కార్యకర్తలు శంకరం, రాంబాబు, కృష్ణ, భాస్కర రెడ్డి, లక్ష్మీ నారాయణ, మూర్తి, జి వి కె రాజు తదితరులు ఉన్నారు.




# తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండల స్థాయిలో తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు ఏర్పాటు చేసి ప్రతి సోమవారం పి జి ఆర్ ఎస్ తో పాటుగా రెవెన్యూ క్లినిక్ లుపెట్టమని ఈ రెవెన్యూ క్లినిక్ లో రీ సర్వే సమస్యలు మరియు 22– , జాయింట్ పట్టాల సమస్యలపై వచ్చిన అర్జిలపై చర్యలు తీసుకొంటారు అని .రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించియున్నారు. సోమవారం మండల తహసిల్దార్ ఆదేశాలపై తాళ్లపూడి మండలం లో తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు ఏర్పాటు చేయడమైనది.




# ఆర్టీసీ బస్సులో పొగలు

**కొవ్వురు నీలగిరి ప్రతినిధి**

తాళ్లపూడి బస్టాండ్ లో ఆర్టీసీ బస్సులో బస్సులో బస్ లో నుండి హఠాత్తుగా వచ్చిన పొగలుప్రయాణికులకు భయం కలిగించింది. సోమవారం ఉదయం జరిగిన సంఘటన వివరాలు ప్రకారం, నిడదవోలు డిపో బస్ పోలవరం నుండి నిడదవోలు వెళ్తూ, ప్రయాణికులు కోసం తాళ్లపూడి బస్టాండ్ లో ఆగింది. ఈ నేపథ్యం లోనే బస్ నుండి పొగలు వెలువడటం తో ఒక్కసారిగా జనం బెంబేలు అయ్యారు. డ్రైవర్ అంతా పరిశీలించాక ప్రమాద కర పరిస్థితి కాదని తేల్చాక ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.




# మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ఉండి లెక్కింపు

**మంత్రాలయం డిసెంబర్ 29 (నీలగిరి వార్త)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ఉండి లెక్కింపు శ్రీ మఠం మేనేజర్లు ఎస్ కే శ్రీనివాసరావు, జోషి ఆధ్వర్యంలో నిర్వహించారు. డిసెంబర్ నెల 20 రోజులు గాను మూడు కోట్ల అరవై రెండు లక్షల అరవై తొమ్మిది వేల రెండు వందల నలవై ఏడు రూపాయలు కాయిన్స్, పది లక్షల తొంబై ఏడు వేల మూడు వందల నలభై రూపాయలు కరెన్సీ, బంగారు, ఎనబై ఏడు గ్రాములు,వెండి, తొమ్మిది వందల పది గ్రాములు మొత్తం అమౌంట్ మూడు కోట్ల డెబ్బై మూడు వేల అరవై ఆరు వేల ఐదు వందల ఎనబై ఏడు రూపాయలు వచ్చినట్లు శ్రీ మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీమఠం సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

